

మనం
నిజామాబాద్
కామారెడ్డి - ఆదిలాబాద్ - నిర్మల్
శుక్రవారం | 5 జనవరి | 2018 | పేజీలు : 16

ప్రజలకు అందుబాటులో ఉంటా
సబ్‌కలెక్టర్ అనురాగ్ జయంతి



కలెక్టర్‌ను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ అనురాగ్ జయంతి

బోధన్, జనవరి4, మనంన్యూస్ : బోధన్ డివిజన్ పరిదిలోని రైతులకు, అన్ని వర్గ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురు అయిన వాటిని పరిష్కారించేదుకు అందుబాటులో ఉంటానాన్ని నూతనంగా బదలి పై బోధన్‌కు వచ్చిన సబ్‌కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. అయన గురువారం రోజున బోధన్ పట్టణంలోని కార్యాలయంలో రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని జి.హెచ్.ఎం.సి బదలి పై వెల్లిన సిక్తాపట్నాయక్ నుండి బోధన్ సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు అనురాగ్‌జయంతి స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిదిలోని రైతులకు సాగునీరు. అందుతుందాలేని ఇటి విషయం పై సంబందిత అధికారులను అడిగితెలుసుకుంటాన్నాని అన్నారు. బోధన్ డివిజన్ పరిధిలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, వాటి వివరాలు సేకరించి పేద ప్రజలకు వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని అన్నారు. విద్య రంగాని పటిష్టం చేసేందుకు పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ విద్య పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చలని అయన అన్నారు. సబ్‌డివిజన్ పరిధిలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి సబ్‌డివిజన్ ఎడపల్లి, కోటగిరి, రెంజల్, వర్ని, రూద్రూర్ ప్రాంతాలనుండి వేల సంఖ్యలో రోగులు ఆసుపత్రికి వస్తారని

మిగతా 16లో..



ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
నిజామాబాద్ ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 4, మనం న్యూస్ : కళ్లు లేవని క్రుంగ పోకుండా ఆత్మావిశ్వాసంతో కష్టపడి ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ ఏ.రవీంధర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక న్యూ అంబేద్కర్ భవనంలో ఐసిడిఎస్, స్నేహ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో లూయిబ్రెయిల్ 209 జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జి కలెక్టర్ ఏ.రవీంధర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. అంథత్వమనేది ఆరోగ్య, ఇతర కారణాల వలన వస్తుందని నిరాశతో క్రుంగి పోకుండా లూయిబ్రెయిల్ కనిపెట్టిన లిపి పరికరంతో విజ్ఞానానికి పెంపొందించుకోవాలని సూచించారు. లిపి ఒక ఉన్న వరమని కష్టపడి దీని ద్వారా ముందుకు వెళ్లితే ఏదైన సాధించవచ్చు అన్నారు. చాలా మంది అంధులు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని సివిల్ సర్వీసెస్ పరీక్షలు వ్రాసి కేంద్రం, రాష్ట్ర ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంధ సంస్థల ద్వారా అంధులు మానసిక, శారీరక, వికలాంగులతో పాటు అనాథలకు కూడా చేయూత నందిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక హోమ్, పాఠశాలలు స్థాపించి విద్యా వసతులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇదే సెంటర్‌లో అంధులు కూర్చుని మాట్లాడానికి కమిటి హాల్‌లో సౌకర్యాలు కల్పిస్తున్నమన్నారు. స్నేహ సొసైటి ద్వార మానసిక స్నేహ సొసైటి కార్యదర్శి

మిగతా 16లో..

17 వరకు

భూ ప్రక్షాళన పూర్తిచేయాలి
జిల్లా కలెక్టర్ సత్యనారాయణ



- పక్కాగా రైతుల భూ రికార్డుల పరిశీలించాలి
- 96 శాతం భూ ప్రక్షాళన పూర్తయినట్లే

నవిపేట్, జనవరి 4, మనం న్యూస్ : ఈ నెల 26 నుండి పట్టా పాస్ పుస్తకాల పంపిణీలో భాగంగా రైతుల యొక్క భూ వివరాలు పక్కాగా పరిశీలించగా ఎల్లారెడ్డి మండలంలోని 31 గ్రామాలకు గాను 21 గ్రామాలు పూర్తి భూ రికార్డుల వివరాలు సేకరణ జరిగిందని ఇంకా 7 గ్రామాలు భూ ప్రక్షాళన కొనసాగుతోందని మిగితా 3 గ్రామాలలో మొదలు పెడుతున్నట్లు తహాశీల్దార్ అంజయ్య జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మండలంలోని రెవెన్యూ సిబ్బంది నిర్వహిస్తున్న

మిగతా 2 లో..

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర
శుభాకాంక్షలు తెలిపిన ఎస్సైలు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్సైలు

నిజామాబాద్ టౌన్, జనవరి 04, మనం న్యూస్: నిజామాబాద్ పట్టణంలో గురువారం పోలీస్ స్టేషన్ ఎస్సైలు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి, నగర సిఐలు పాల్గొన్నారు.

ఇందూర్ హైస్కూల్‌లో
ఆరోగ్య అవగాహన సదస్సు



వైద్యం అవగాహన కల్పిస్తున్న వైద్యులు

బోధన్ రూరల్, మనంన్యూస్: బోధన్ పట్టణ శివారులో ఆచన్‌పల్లి ఇందూర్ హైస్కూల్ గురువారం రోజున ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యులు శ్రీకాంత్ ముఖ్యఅతిధిగా హజరై విద్యార్థులు నిత్యజీవితంలో ఎదు ర్కొనే అనేక ఆరోగ్య సమస్యలకు నివారణ తెలిపారు. అందులో బాగంగా 90 శాతం వ్యాదులకు, రుగ్మతలకు, శుభ్రమైన అలవాటే అని అన్నారు.

బోజనం చేసే ముందు మల మూత్ర విసర్జన తరువాత, తప్పక సబ్బుతో చేతులు శుభ్రంచేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు తీసుకోనే, నీరు ఆహారం ద్వారా అనేక రుగ్మతలకు లోను అవుతున్నారని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యనియములు, పోటాంచనందు వల్ల భారి ఎత్తున్న ముల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. విద్యార్థులలో సాధారణంగా కనుబడే ,అనేక జ్వరాలు, మూర్చ , కల్లు తరగడం, స్కేబీస్ తదితర వ్యాధులకు కారణాలు వివరించి నావారణ తెలిపారు. అనంతరం కరెస్పాడెంట్ కొడాలి కిశోర్ మాట్లాడుతూ ఆరోగ్య సదస్సు వల్ల విద్యార్థుల దైనందిన అలవాట్లలో మార్పు రావడం ద్వారా అనేక వ్యాదులను దూరం చేసుకోవచ్చుఅని అన్నారు. విద్యార్థులను చైతన్య పరిచిన శ్రీకాంత్‌కు అయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసరాజురామారాజు, అడ్మిస్ట్రేటివ్ ఇన్‌చార్జ్ కె.స్వాతి, హస్టల్ ఇన్‌చార్జి అశోక్‌రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న

17 వరకు భూ ప్రక్షాళన పూర్తిచేయాలి



కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

(మొదటి పేజీ తరువాయి)

మాన్యువల్ పహాణి కార్యక్రమంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 473 గ్రామాలు 56 రెవెన్యూటీంలతో రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ఇప్పటికి 96 శాతం భూమిని పూర్తిగా పరిశీలించడం జరిగిందని 11 అంగేజర్‌లకు సంబంధించిన పహాణి కార్యక్రమం 1బి మాన్యువల్, పహాణి కార్యక్రమం డాటా ఎంట్రీ నడుస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17లోగా మాన్యువల్, పహాణి కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 8,72,297 ఎకరాల భూమిని పరిశీలించడం జరిగిందని అందులో భాగంగా అటవీ శాఖకు సంబంధించిన 15,731 ఎకరాలు సాదా బైనామా 1278 ఎకరాలు, కుటుంబ తదితర తగాదాలకు సంబంధించిన 4083 ఎకరాలు, వక్ఫ్ సంబంధించిన భూమి వివరాలు 279 ఎకరాలు బి క్యాటగిరికి సంబంధించిన 35720 ఎకరాలు, బి, క్యాటగిరిలో పివోటి సంబంధించిన 12,041 ఎకరాల భూమి, 2010 ఎకరాల భూమి సివిల్ కోర్టులలో ఉన్నట్లు, 370 ఎకరాల భూమి అప్పీల్ దశలో, ఉన్నట్లు ఇంకా మిగిలిన వాటికి సబ్ కమిటి చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ సత్యనారాయణ ఎల్లారెడ్డిలోని తాసిల్ కార్యాలయంలో గురువారం జరుగుతున్న భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలించి విలేకరుల సమావేశంలో తెలిపారు. అంతకు మునుపు లింగంపేట్ తహశీల్ కార్యాలయంలోని భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలించారని ఎల్లారెడ్డి ఆర్డివో దేవేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను నేరుగా పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మైనార్టీ గురుకుల పాఠశాలను సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో అదనంగా ఉన్న పాఠశాలలోకి మార్పిడి చేయాలని, ఇరుకుగా ఉన్న గిరిజన బాలికల పాఠశాలను మైనార్టీ గురుకులలోకి మార్పిడి పనులని పరిశీలించారు పాఠశాలలో మార్పిడిలో ఏవైనా మౌళిక సదుపాయలు ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో దేవేందర్ రెడ్డి తహశీల్దార్, అంజయ్య, ఎంపిపి నక్క గంగాధర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పిఆర్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

తూతూ మంత్రంగా జరిగిన తనిఖీలు

బోధన్ ,మనంన్యూస్: బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో వ్యక్తగత మరుగుదోడ్లలో భారి కుబ్బకోనం జరిగిందంటు వచ్చిన వార్తల పై జిల్లా అధికారులు స్పందించి బుధవారం రోజున గ్రామంలో విచారణ నిర్వహించారు. కాని విచారణ చేయాల్సి అధికారి లబ్ధిదారులను ఒకరినే మాత్రమే కలిసి గ్రామ ప్రజా ప్రతినిధి, ఎపివోలను వెంట పెట్టుకోని వెల్లడం పై పలు అనుమానాలు దారి తీస్తుంది ! విచారణకు వంచ్చిన అధికారిని గ్రామస్థులు నిలదిసి మవదకు ఎందుకు రాలేదని వాగ్వదానికి దిగడం జరిగిందని ఆ గ్రామస్తులు అరోపిస్తున్నారు. ఇటి విషయం పై నామ మాత్రంగా విచారణ కోనసాగిస్తున్నారు. గతంలో సదరు అధికారి విచారణకు వచ్చి నామమాత్రంగా చేసి వెళ్లిపోవడంతో పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందని ఈ అధికారి స్థానంలో మరొక అధికారిని నియమించి పూర్తిస్థాయిలో విచారణ చేసి అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఊట్‌పల్లి గ్రామంలోని పలువురు లబ్ధిదారులను కోందరు బెదిరించినట్లు ఆరోపనలు వస్తున్నాయి. తమకు అనుకులంగా విచారణ అధికారులకు చెప్పక పోతే మీకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అమలు చేయమంటు వారు బెదిరిస్తున్నాట్లు విశ్వనియ సమాచారం. అధికారులు ప్రతి ఒక్కరి బ్యాక్ ఖాతాల పై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించినట్లు అయితే అసలు విషయం బయటకు వచ్చే అవకాశం ఉంటుందని లబ్దిదారులు పేర్కొంటున్నారు.



తనిఖీలు చేసిన దృశ్యం

దళితులపట్ల చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం



వినుత్నరితిలో నిరసన దృశ్యం

బోధన్‌టౌన్, జనవరి4,మనంన్యూస్ : బోధన్ పట్టణంలోని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగా నాయకత్వంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో వినూన్న రితిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి డల్లాసురేష్ మాట్లాడుతూ కె.సి.ఆర్ ప్రభుత్వం వర్గీకరణకు అనుకులమని ప్రకటనల్లో చిత్తశుద్ది వుంటే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 5వ తేది వరకు నడుస్తాయి. వెంటనే మందకృష్ణ పై పెట్టిన కేసులు వెంటనే వెన్నకి తీసుకోవాని వారు డిమాండ్ చేశారు.

కెసిఆర్ మాదిగల పట్ల ప్రేమ వుంటే పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోపు కె సిఆర్ నాయకత్వంలో అఖిల పక్షాన్ని ఢీల్లీకి తీసుకెళ్ళి కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని, లేని యేడల టిఆర్ఎస్ ఎం.పిల ద్వారా పార్లమెంట్‌లో ఎస్ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కన్వీనర్ గంగాధర్, జిల్లా నాయకులు అడ్డాకుల తీమ్మప్ప, శంకర్, గంగన్ నర్సింం, నర్సింగ్‌రావు, సాయిలు, లక్ష్మణ్, నీల పోశెట్టి, గంగాధర్,విజయ్, టి.అబ్బయ్య, రవి, కోప్పర్గ రవి, సాయిలు, రాజు ఉన్నారు.

అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పిస్ నాయకులు



ఎమ్మార్పిస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

నవీపేట్, జనవరి 04, మనం న్యూస్‌: మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మార్పిస్ జాతీయ కార్యదర్శి మానికోళ్ల గంగాధర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కేవలం వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరిపిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినా బిజెపి ప్రభుత్వం మాట నిలబెట్టుకోకపోవడం సిగ్గు చేటని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. అదే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, హరీష్ రావులపై ఎన్నో కేసులు ఉన్నాయన్నారు. వారిని అరెస్టు చేయకుండా దళిత సంఘ నాయకుడైన మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు గుర్రాల గంగాధర్, రాజు మాధిగ, సరికేల సాయిలు, జీవన్, సాగర్, లక్ష్మణ్, రాజేశ్వర్, శంకర్, అశోక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

భూంపల్లిలో నేడు మున్నూరుకాపు జెండా ఆవిష్కరణ



మండల మున్నూర్ కాపు అధ్యక్షుడు సంగెం కాశీనాథ్

సదాశివనగర్, జనవరి 04, మనం న్యూస్‌: మండలంలోని భూంపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘంలో శుక్రవారం మున్నూరు కాపు జెండా విష్కరణ కార్యక్రమం నిర్వహించబడునని మండల మున్నురుకాపు అధ్యక్షుడు సంగెం కాశీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే ఏనుగు రవీంథర్ రెడ్డి, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న, రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజన్న విచ్చేస్తున్నారు. కావున మండలంలోని మున్నూరుకాపులు నేడు ఉదయం 11 గంటలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చిట్టిల వ్యాపారి ఆత్మహత్య



చెట్టుకు ఉరి వేసుకున్న వ్యాపారి

కామారెడ్డి రూరల్, జనవరి 04, మనం న్యూస్‌: చిట్టిల వ్యాపారి ఆత్మహత్య కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పెద్ద బజార్‌కు చెందిన చిరు వ్యాపారి బత్తయల సతీష్ కుమార్ క్యాసంపల్లి గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు దేవునిపల్లి ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్తు డబ్బులు ఇచ్చే వారు ఇస్తామని చెప్పి వెళ్లి తీసుకొని వస్తానని చెప్పి మళ్లి తిరిగి రాలేదని ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చిందనిఅన్నారు. అయితే సతీష్ కుమార్ తానే ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరైన ఆత్మహత్య చేసారా అనే కోణంలో ధర్యాప్తు చేస్తున్నామని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు కామారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

అభివృద్ధి పథంలో గ్రామ సభ



మాట్లాడుతున్న సర్పంచ్ శంకర్

బీబీపేట్, జనవరి 04, మనం న్యూస్‌: బీబీపేట్ మండలంలోని మల్కాపూర్‌లో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శంకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై తీర్మాణం చేశారు. గ్రామాలలో వీధి లైట్లు, త్రాగునీరు, మురికి కాలువలు, సీసీ రోడ్లు, ఆరోగ్య ఉప కేంద్రం, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్, వంటి వాటిపై అభివృద్ధి చేస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామలకు చెందిన పంచాయతీ అధికారులు, సిబ్బంది వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



కామారెడ్డి ప్రతినిధి, జనవరి 04, మనం న్యూస్‌: జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమాఖ్య అధ్వర్యంలో జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సుకన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను ఆరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని రాష్ట్రంలో మహిలలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళ పోలీస్ స్టేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పి కోట్టేందుకు సంఘ సభ్యులంతా సమిష్టిగా పని చేయాలని మహిళ సమస్యల పరిష్కారమే ముఖ్య ఉద్దేశంగా పని చేయలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు తాంద్ర కళావతి, జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.లీలా, బాగ్యలక్ష్మి, ఓడ్డెలక్ష్మి, ఎల్లవ్వ, బుచ్చవ్వ, బి.లక్ష్మి, పాల్గొన్నారు.

మండల కేంద్రానికి బస్సు నడపాలి



ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి

బీబీపేట్, జనవరి 04, మనం న్యూస్‌: మందాపూర్ గ్రామం నుండి మండల కేంద్రమైన బీబీపేట్ బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు గాని, వ్యవసాయదారులకు గాని గ్రామ ప్రజలకు గాని అవసరాల నిమిత్తం బీబీపేట్ వెళ్లాలని అంటే 6 కిలో మీటర్లు నడుచుంటు వెళ్లాల్సి వస్తుంది. గ్రామంలో 3 వేలకు పైగా జనాభా ఉన్నారు కాబట్టి బీబీపేట్ నుండి మందాపూర్ గ్రామానికి రోజు 2 సార్లు బస్సు సౌకర్యం కల్పించాలని గురువారం నాడు అసిస్టెంట్ మేనేజర్ దినేష్ కుమార్ కామారెడ్డి డిపోకు జిల్లా కాంగ్రెస్ అధిక ప్రతినిధి అంకన్న నాగరాజు గౌడ్, ఎస్‌టిఓ నర్సయ్య, ఏడిసి దుర్గా గౌడ్, వార్డు సభ్యులు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.

తిమ్మాపూర్‌లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



బాధితుడికి చెక్కును అందజేస్తున్న సర్పంచ్

ఆర్మూర్, జనవరి 4, మనం న్యూస్ః తిమ్మాపూర్ గ్రామంలో సోమ పెద్ద గంగారాంకు సిఎం సహాయ నిధి నుండి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి రూ.75 వేలు మంజూరు చేయించిన చెక్కును నేడు తిమ్మాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా, సర్పంచ్ భూమేశ్వర్ అందజేయడం జరిగింది మంజూరు చేయించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి సోమపెద్ద గంగారాం కుటుంబ సభ్యుల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, చిన్నారెడ్డి, పిఎసిస్ వైస్ చైర్మన్ బద్దం అశోక్, గోపిడి గంగారెడ్డి, రామకృష్ణ, అజారుద్దీన్, ప్రభుదాస్, దేవారాం, రవి, రమేష్, అశోక్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న విఆర్ఏలు

ఇందల్వాయి, జనవరి 04, మనం న్యూస్ః ఇందల్వాయి మండల కార్యాలయంలో గురువారం విఆర్ఏల సంఘం నాయకులు పిట్లం మండలం కారేగావ్ గ్రామానికి చెందిన విఆర్ఏ సాయిలు హత్యకు నిరసనగా తహశీల్దార్ సుధాకర్ రావుకు మెమోరండం ఇస్తూ విధులలో ఉన్న విఆర్ఏ సాయిలు అక్రమంగా తరలిస్తున్న ఇసుక, మోరం ట్రాక్టర్లను నిలిపివేయాలని సూచించగా ట్రాక్టర్ యాజమానులు, డ్రైవర్లు, కలిసి చితక బాది ట్రాక్టర్ టైరు కింద పారవేసి హత్య చేశారని, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం సదుపాయం కల్పించాలని, అలాగే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రయాణిస్తున్న బస్సు నుంచి కింద పడి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి



నిజామాబాద్ క్రైం, జనవరి 04, మనం న్యూస్ః నిజామాబాద్ జిల్లా ఆదర్శ నగర్ ప్రాంతానికి చెందిన మదన్ కుమార్ (22) క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి బస్సులో కళాశాలకు వెళ్తుండగా బస్సు ఫుట్ బోర్డు పైనుండి జారిపడడంతో బస్సు మదన్‌కుమార్ తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మదన్ కుమార్ మృతి చెందాడని, కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని 3వ టౌన్ ఎస్సై కృష్ణ తెలిపారు.



బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాధుల దిష్టిబొమ్మ దగ్ధం



దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు

ఆర్మూర్, జనవరి 4, మనం న్యూస్ః 200 సంవత్సరాల క్రితం తమను అన్ని రకాలుగా పట్టి పీడిస్తు అణచివేతకు గురి చేస్తు తమ హక్కులను కాలరాస్తు మతోన్మాదంపై జరిపిన తిరుగుబాటులో వీరమరణం పొందిన తమ వారిని స్మరించుకుంటు భీమా కోరేగావ్‌లో నిర్వహించిన విజయోత్సవ సభకు వెళ్లిన దళితులపై పట్టపగలు నడిబజార్లలో రాళ్ల రువ్వుతు దళిత యువకుడు రాహుల్ మడి యాదవ్ మృతికి కారణమైన బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుబంధ మతోన్మాద సంస్థల మనువాద ముర్ఖులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తు ఏఐకెఎంఎస్, పిడిఎస్‌యు, పివైఎల్‌ల ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తా వద్ద మతోన్మాద దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు బి.దేవారాం మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు తమ మనువాద భావజాలంతో మత ఘర్షణలు, కుల ఘర్షణాలకు పురి గొల్పుతున్నాయని, దాంట్లో భాగంగానే దేశ వ్యాప్తంగా దళితులపై, మైనార్టీలపై దాడులు, హత్యలు చేయటమే గాక నేడు ఏకంగా అంటరాని వాళ్లుగా అనేక ఏళ్లుగా వివక్షతలు గుర్తై అవమానంచబడి నలిగిపోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసి సబ్ డివిజన్ నాయకులు ఎం.సుమన్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు బి.కిషన్, వి.సూరిబాబు, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, కార్యదర్శి జె.సంతోష్, ఏఐకెఎంఎస్ నాయకులు నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిరావు కమిటీ సిఫారసును తిరస్కరించండి

పిడిఎస్‌యు



ఎంఈఒకు వినతి పత్రం అందజేస్తున్న పిడిఎస్‌యు నాయకులు

ఆర్మూర్, జనవరి 04, మనం న్యూస్ః ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆర్మూర్ డివిజన్ కమిటి అధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ప్రతి సంవత్సరం 10 శాతం ఫీజులను పెంచుకోవచ్చునని తిరుపతిరావు కమిటి సిఫారస్సులను తిరస్కరించాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, తల్లిదండ్రుల జేబులు చిల్లుపడేటట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ ఉపాధ్యక్షుడు ఎస్.దుర్గాప్రసాద్, కార్యదర్శి జె.సంతోష్, నిఖిల్, రాము, రాకేష్, పవన్‌కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై

ఇంటింటా సర్వే నిర్వహించిన టి-మాస్ ఫోరం



ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న టి-మాస్ ఫోరం కమిటి సభ్యులు

ఎడపల్లి, జనవరి 04, మనం న్యూస్ః ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాద్‌లో గల 11, 14వ వార్డులలో ప్రజా సమస్యలపై గురువారం టి-మాస్ ఫోరం కమిటి సభ్యులు ఇంటింటా సర్వే నిర్వహించారు. సర్వేలో టి-మాస్ ఫోరం కమిటి వారికి ప్రజలు అనేక సమస్యలు వివరించారు. తమ కాలనీల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని మురికి కాలువలు అధ్వానంగా ఉన్నాయని దీంతో పందుల సంచారం అధికమైందన్నారు. మురికి కాలువల వాసన భరించలేక ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని టి-మాస్ ఫోరానికి ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో టి-మాస్ జిల్లా స్టిరింగ్ కమిటి సభ్యులు జంగం గంగాధర్, మాల పెద్దలు, పోశెట్టి, సాబేర బేగం, షాహీన్ బేగం, నాగరాణి, లత, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణి స్త్రీలు

పభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా చూడాలి

ఎడపల్లి, జనవరి 04, మనం న్యూస్ః



ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణి స్త్రీలు ప్రసవం జరిగేలా అంగన్‌వాడిలు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు కృషి చేయాలని ఎడపల్లి ఎంపిపి రజిత యాదవ్ సూచించారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో అంగన్‌వాడి, ఆశా, ఏఎన్ఎంలు కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిల్లో వైద్య సిబ్బంది సేవలు అందించాలని ఆమె అన్నారు. కేసిఆర్ కిట్టు పథకంపై గర్భిణిలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడి కేంద్రలలో సరిపడ వంటకాలు వడ్డించడం లేదని తమకు ఫిర్యాదులు వస్తున్నాయని అంగన్‌వాడి కార్యకర్తలు వారి తీరు మార్చుకోవాలని ఆమె సూచించారు.

దళితులపై దాడులు చేసిన వారిని శిక్షించాలి



దిష్టిబోమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

బోధన్ టౌన్, మనంన్యూస్: రోజు రోజుకు దేశంలో దళితుల పై దాడులు పెరిగిపోతున్నాయని మహరాష్ట్రలో దళితుల పై జరిగిన దాడికి నిరసనగా గురువారం రోజున బోధన్ పట్టణంలోని వివిధ దళిత సంఘాల నాయకుల ఆద్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మహరాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబోమ్మను దగ్ధం చేశారు. అనంతరం రైల్వేగేట్ వద్ద రాస్తారోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ బీమ్‌కోరేగావ్ దళిత సైనికుల అమర వీరుల స్థూపం వద్ద దళితులకు సంబందించిన వాహనాల పై దాడులు చేశారని దళిత నేత మృతి కారణం మైన వారి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సాలురాలో ...

బోధన్ మండలంలోని సాలురా గ్రామంలో దళిత నాయకులు గురువారం తెలంగాణ- మహరాష్ట్ర సరిహద్దు ప్రదాన రహదారిపై రస్తారోఖో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల పై దాడులు చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరవృతంగా కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని లేని యడల పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని సాలురా గ్రామ దళిత సంఘాల నాయకులు పాండు, సంజీవ్, దంతు, లాలయ్య, మొగులయ్య దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



రైల్వేగేట్ వద్ద దర్నా చేస్తున్న దృశ్యం

బహిరంగ మల విసర్జన చేస్తే కఠిన చర్యలు తప్పవు



బీటినగర్ పాఠశాలను పరిశిలిస్తున్న దృశ్యం

బోధన్ ,మనంన్యూస్ : భారతదేశ ప్రదాని నరేంద్ర మోడి స్వచ్ఛభారత్ కార్యక్రమాని స్వచందంగా ప్రవేశ పట్టిందని దిని పై కేంద్రప్రభుత్వం ప్రత్యేక బృందాని ఏర్పాటు చేసింది. అందులో బాగంగా గురువారం రోజున బోధన్ పట్టణంలోని బీటినర్ ప్రాధమిక ఉన్నత పాఠశాలను, పాండు చెరువును డీల్లీ నుండి వచ్చిన పి.సి.ఎ బృందం అయిన అనిల్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పాఠశాలలో వ్యక్తి గత మరుగుదోడ్లను పరిశిలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తి గత మరుగు దోడ్లను ఉపయోగించుకోవాలని బహిరంగ మలవిసర్జన చేయరాదని అలాచేసినట్లు అయింతే ఆట్టి వారి పై 500 రూపాయిలు జరిమాన విదించడం జరుగుంతుందని, ప్రభుత్వ ఉద్యోగులకు పై శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్‌కు సహకరించాలని వ్యక్తిగత మరుగు దోడ్లను నిర్మించుకోవాలని అయన సూచించారు. వ్యక్తి మరుగు దోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చెస్తుందని ఇటి వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అయన అన్నారు. అయన వెంట మున్సిఫల్ కమిషనర్ స్వామినాయక్, డి.ఇ శివానందం, ఎ.ఇలు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదతిరులు ఉన్నారు.

రిజిస్టేషన్ రద్దుచేయాలని

సబ్‌రిజిస్టేషన్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న మైనార్టి నాయకుల దృశ్యం

బోధన్, మనంన్యూస్ : బోధన్ పట్టణంలోని నాదేల్లి మజీద్ వక్ఫ్‌బోర్డుకు చెందిన ఇనామ్ భూమి సర్వేనెంబరు 665/1,2,3 సర్వేనెంబర్‌లో 5 ఎకరాల 32 గుంటల భూమి పట్టణ శివారు ప్రాతంలో ఉందని ఇట్టి భూమిని రిజిస్టేషన్ ఎవరి పైన చెయ్యరాదని అట్టి భూమిని బోధన్ సబ్‌రిజిస్టర్ ఒక పేరు పైన రిజిస్టేషన్ చేశారని పేరుకోంటు మైనార్టి నాయకులు పెద్ద ఎత్తున్న గురువారం రోజున సబ్ రిజిస్టేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇట్టి ధర్నా విషయాని బోధన్ ఎసిపి రఘు తెలుసుకోని పోలీస్ బలగాలతో సంఘటన స్థలానికి చెరుకోని మైనార్టి నాయకులు సముదాయించారు. మైనార్టి నాయకులతో పోలీసులు మాట్లాడుతూ తమ సమస్యలు ఎమైన ఉంటే లికితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆయన సూచించగా నాయకులు రిజిస్టేషన్ వర్ఫ్‌బోర్డు భూములను రిజిస్టేషన్ చేసిన దానిని రద్దుచేయాలని వారు ఫిర్యాదు చేశారు.



మైనార్టినాయులతో మాట్లాడుతున్న పోలీసులు

బహిరంగ మల మూత్ర విసర్జనపై దండోరతో అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బోధన్ టౌన్ ,మనంన్యూస్ : బోధన్ పట్టణంలోని బహిరంగ మల మూత్ర విసర్జన పై గురువారం రోజున మున్సిఫల్ కమిషన్ అద్వర్యంలో వార్డులో దండోరతో పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బహిరంగ విసర్జన వల్ల అనేక రోగాలకు గురి అయ్యే అవకాశం ఉందని దినిని అందరు దృష్టిలో ఉంచుకోని వారి ఇళ్ళలోని ఉన్న వ్యక్త మరుగుదోడ్లను ఉపయోగించుకోవాలని అయన పట్టణ ప్రజలకు కోరారు. అయన వెంట మున్సిఫల్ డి.ఇ, ఎ.ఇ, సిబ్బంది ఉన్నారు.

సాయిబాబాను దర్శించుకున్న భక్తులు

రుద్రూర్,మనంన్యూస్: వర్ని మండల కేంద్రంలోని కోటయ్య క్యాంపులో సాయిబాబాను గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లోని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి నిర్వహకులు తెలిపారు.

తగిలేపల్లిలో రెవెన్యూసభ

రుద్రూర్,మనంన్యూస్: వర్ని మండలంలోని తగిలేపల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ సభ నిర్వహించారు. ఉపతహసిల్దార్ ముజిబ్ సర్వే వివరాలు వివరించారు. ఏమైన పోరపాట్లు ఉంటే సరిచేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కీరిబాయి, అధికారులు, నాయకులు , రైతులు పాల్గొన్నారు.

పాతవర్నిలో గ్రామ సభ

రుద్రూర్,మనంన్యూస్: వర్ని మండలంలోని పాతవర్నిలో గురువారం గ్రామసభ నిర్వహించారు. పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. గ్రామసభలో గ్రామసర్పంచ్ మేక వీరలక్ష్మి, మేకవీరాజు, వార్డు మెంబర్లు పంచాయితి కార్యదర్శి అబ్బాగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

6న ముఖాముఖి సమావేశం

మోర్తాడ్, జనవరి 04, మనం న్యూస్ : ఏర్గట్ల మండల కేంద్రంలో ఈ నెల 6వ తేదిన కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే రైతుల ముఖాముఖి సమావేశం కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, రాజారాం యాదవ్, కిసాన్‌ఖేత్, నాయకులు అన్వేష్ రెడ్డి, సమావేశమయ్యారు. ఈ నెల 6న ఆర్మూర్ రైతులతో ముఖముఖి ఉంటుందని వరి, పసుపును మద్దతు ధరపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోమదేవారెడ్డి, అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 5)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమైన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

రేపటి నుండి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

వేములవాడ, జనవరి 4, మనం న్యూస్ః వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 6 నుండి 10వ తేది వరకు సద్గురు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్బంగా గురువారం ఆహ్వానపత్రికలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో దూస రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 6న శనివారం ఉదయం 5.40 గంటలకు స్వస్తి పుణ్యాహావచనం, 7.25 గంటలకు సంకీర్తన, 9.30లకు జ్యోతి ప్రజ్వలన, వేదపఠనం, 10 గంటలకు చౌటి లక్ష్మణామూర్తితో త్యాగరాజస్వామి వారి జీవిత విశేషాలు, 10.30లకు శ్రీమతి కె గీతా, నరహరి, రేవతి, లత, పద్మలత, అనుపమలతో పంచరత్నగానం, మధ్యాహ్నాం 2 గంటలకు హైద్రాబాద్ కళ వారి భక్త సంగీత విభావరి, 4 గంటలకు సిద్దిపేటకు చెందిన పవన్‌కుమార్ సంగీత విభావరి, 5 గంటలకు ఆల్‌ఇండియా రేడియో ఆర్టిస్ట్ డి వర్ధినితో శాస్త్రీయ సంగీత కచేరి, 6.30 గంటలకు నిజాంబాద్‌కు చెందిన జ్ఞాన సరస్వతీ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల వారిచే భక్తి సంగీత విభావరి, 7.30లకు హైద్రాబాద్ రమణి సిద్ది బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శన, 8.30 గంటలకు ఉషా గాయత్రీ బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శన, 10.30లకు మధురకు చెందిన సుమిత్రా యూత్ వారి పాదుకా పట్టాభిషేకం పౌరాణిక నాటక ప్రదర్శన, 7వ తేదిన 9 గంటలకు మద్దపల్లి లలిత శ్రీకుమారిల భక్త సంగీత విభావరి, 10 గంటలకు శ్రీరాంభట్టా భాగవతా హరికథ కాలక్షేపం, 12 గంటలకు భక్త సంగీతం, మధ్యాహ్నాం 2 గంటలకు వేములవాడకు చెందిన శివసాయి కృష్ణా భజన మండలి వారిచే నామసంకీర్తన, 3 గంటలకు అనితా బృందంతో భక్తి సంగీతం, 4 గంటలకు మధుబాబు భక్త సంగీత విభావరి, సాయంత్రం 5 గంటలకు మంగళపల్లి అభిజ్ఞతో శాస్త్రీయ భక్త విభావరి, 6 గంటలకు ఢిల్లీ విద్యాపీఠం ప్రొఫెసర్ డాక్టర్ మణికంఠన్ శాస్త్రీయ సంగీత కచేరి, 7.30లకు వీణాసోలో కచేరి, 8.30లకు కూచిపూడి నృత్య ప్రదర్శన, 9.30 గంటలకు భక్త రామదాసు ప్రభుత్వ నృత్య సంగీత కళాశాల వారి కూచిపూడి నృత్య ప్రదర్శన, రాత్రి 10 గంటలకు ఆదిలాబాద్‌కు చెందిన స్రవతా వేదజ్ఞ నృత్యమాల అకాడమీ వారితో కూచిపూడి నృత్య ప్రదర్శనలాంటి కార్యక్రమాలు ఉంటాయని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈవో తెలిపారు.



ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఆలయ స్థానాచార్యుడు

అంగన్‌వాడీ భవనాల బిల్లులు ఇప్పించండి





వీర్నపల్లి,మనం న్యూస్ః వీర్నపల్లి మండల కేంద్రంలో 7గ్రామాలలో 22అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి.నూతన భవనాలు ప్రభుత్వం నిర్మించడానికి పచ్చజెండా ఉపి 2సంవత్సరాలు గడిచి పోయింది.ఇప్పటి వరకు రెండు మాత్రమే నూతనంగా ప్రారంభొత్సవం చేసినారు.మిగిత భవనాలు మద్యంతరంగా అగిపోయినాయి. ప్రభుత్వం తొందరగా బిల్లులు చేల్లిస్తుందని అప్పులు చేసి భవనాలు నిర్మించిన కాంట్రాక్టర్లు అధొగతి పాలవుతున్నారు.బిల్లులు వచ్చేలా చూడాలని ఎన్ని మార్లు,ఎంపి వినోద్‌కుమార్,మంత్రి కేటిఆర్‌లకు ప్రస్తుత ఉమ్మడి జిల్లాల శిశు సంక్షొమ శాఖ చెర్మెన్ అయినా,గుగులోతు రేనా గార్లకు విన్నవించినా ప్రయోజనం లేదని,కాంట్రాక్టర్లు అవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమకు బిల్లులు వచ్చేలా చూడాలని కోరినప్పటికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని.ఇట్టి పని నిధులు రాష్ట్ర ప్రభుత్వానివి కాదు కేంద్ర ప్రభుత్వానివి అని,మరి కోందరు అధికారులు ,ఎప్తున్నారని,సదరు కాంట్రాక్టర్లు అందోళన చెందుతున్నారు.మత శిశు సంక్షేమశాఖ చెర్మెన్ గుగులోతు రేనా సోంతం గ్రామం ప్రస్తుత మండల వీర్నపల్లి కాబట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూడాలని పనులు పూర్తి అయ్యేలా చూసి పూర్తి స్థాయిలో భవనాలు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సావిత్రిబాయిపూలే జయంతి వారోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనం

వేములవాడ, జనవరి 4, మనం న్యూస్ః సావిత్రిబాయి పూలే 187వ జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని నేడు సినారే కళామందిర్‌లో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఔత్సాహిక కవులు, రచయితలు ఇట్టి సమ్మేళనంలో పాల్గొని మహానీయుల జీవిత చరిత్ర, బాలిక విద్య, నేటి సమాజం పరిస్థితులు అనే అంశంపై కవితలు, రచనలు తెలిపాలని కోరారు. మధ్యాహ్నాం 1 గంటలకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షుడు జూగంటి జగన్నాథం, రచయిత పెద్దింటి అశోక్, అష్టవధాని శ్రీహరి శర్మలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

ఈ నెల 7న జిల్లా కేంద్రంలో జరిగే ముగింపు సమావేశాల్లో ఉత్తమ ఉపాధ్యాయులను, ఉద్యోగులను గుర్తించి సన్మానం చేయనున్నారన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్

త్వరలో ఎస్పీయంకు మంచిరోజులు..



శ్రమధానంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కొనప్ప

కాగజ్‌నగర్ టౌన్ జనవరి 04 మనం న్యూస్ ః కాగజ్‌నగర్ పట్టణంలో ఎస్పీయం పేపర్ మిల్లుకు మంచిరోజులు వస్తున్నాయని ఎమ్మెల్యే కోనేరు కొన్నప్ప అన్నారు. గరువారం కార్మికులతో కలిసి శ్రమదాన కార్యాక్రమంలో ఆయన పాల్గొని వారితో పాటు ఎస్పీయం శుభ్రం చేయడానికి తన వంతు సహకారాన్ని అందించారు. కార్మికులతో కలిసి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 10వ తేదిన మలేషియా కంపెనీ ప్రతినిధులతో పాటు, మరికొంత మంది పాల్గొని కంపెనీని పరిశీలిస్తారని ఆయన తెలిపారు. ఎన్‌సిఎల్‌టి కోర్టులో ఉన్న తీర్పు ఈనెలాఖరున వస్తుందని దాని కోసం ఎదురుచూస్తున్నామన్నారు. స్వచ్చాందంగా శ్రమదానంలో పాల్గొన్న కార్మికులను ఆయన అభినందించారు. శ్రమదానం చేస్తున్న కార్మికులకు అన్నదానం కార్యకరమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వహించితే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో గంగాదర్‌గౌడ్



సమావేశంలో పాల్గొన్న అధికారులు

బెజ్జూర్ జనవరి 04 మనం న్యూస్ ః మరుగుదొడ్ల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిస్తే చర్యలు తప్పవని కుమ్రంభీం జిల్లా డిపివో గంగాదర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పని సరని, అందుకు ప్రజలకు అవగాహన కల్పించి మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకొవాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లాలో బెజ్జూర్ మొదటి స్థానంలో ఉందని, దీనిని ఇలాగే కొనసాగించాలన్నారు. జనవరి 26వ తేదిలోగా మూడు గ్రామాలను ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించాలన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ డిఆర్‌పిలు గ్రామస్థాయి నుండి పనిచేసి అన్ని వివరాలు సేకరించాలన్నారు. జియోట్యాకింగ్ పకడ్బందిగా చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టేంట్లకు జియోట్యాంకింగ్‌పై సరైన అవగాహన లేక లబ్ధిదారులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఎఫ్ఎలు తమ లక్ష్యాలను సాధించకుంటే వారిని తొలగించడానికి సిఫార్ చేస్తామన్నారు. లక్ష్యం చేరే వరకు నిద్రపోకూడదన్నారు. బహిరంగా మల విసర్జన గ్రామాలు ఏర్పడడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో తోటాజీ, ఎపిడి బావనరుషి, ఎపివో సాకిర్‌ఉస్మాని, ప్రత్యేకాధికారి మద్దులేటి ఉన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ అశోక్‌కుమార్

ఆసిఫాబాద్ జనవరి 04 మనం న్యూస్ ః జిల్లాలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొవాలని జిల్లా సంయుక్త పాలనాధికారి అశోక్ కొరారు.గురువారం జిల్లా కేంద్రంలో కందుల కొనుగోలు కొరకు జిల్లా స్థాయి కమీటీతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడాతూ గతంలో జిల్లాలో మూడు కొనుగోలు కేంద్రాలు ఉండగా అదనంగా కాగజ్‌నగర్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కందుల మద్దతు ధర రూ 5450 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. కందులు నాన్యత ప్రమాణాలు పాటించాలని, తేమ లేకుండా ఆరబెట్టి, చెత్తాచెదారం లేకుండా, మట్టిబెడ్డలు శ్రభపరిచి కందులు కొనుగోలు కేంద్రానికి తీసుకరావలని ఆయన కొరారు. కందులు కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చే సమయంలో ఆదార్‌కార్డు, ఎఈవో దృవికరణ పత్రాలు, బ్యాంకు ఖాతా నెంబర్‌లు తప్పకుండా తీసుకరావాలని సూచించారు. ఈనెల 16,17వ తేదిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెఫిడ్ డిఎం గౌరీ నాగేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జి గోపాల్, జిల్లా సహకార సంస్థ అదికారి మద్దిలేటి పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్‌కు పదొన్నతి

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః కాల్వశ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రవికుమార్‌కు ఎఎ స్సెగా పదొన్నతి లబించింది.గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఆఫ్



పోలీస్ విక్రమ్‌జిత్ దుగ్గల్, రవి కుమార్‌కు ఎఎస్సెగా పదొన్నతి కల్పిస్తు చిహ్నాం ధరింపచేసి బాధ్యతలు అప్పగించారు. క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువ కావలని సూచించినట్లు సమాచారం ఈసందర్బంగా కాల్వశ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టే బుల్స్ హర్షం వ్యక్తం చేశారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



రికార్డులు పరిశీలిస్తున్న డిటిడివోడిటిడివో కృష్ణనాయక్

బెజ్జూర్ జనవరి 04 మనం న్యూస్ ః పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని డిటిడివో కృష్ణానాయక్ అన్నారు. గురువారం మండలంలోని సల్లుగపెల్లి ఆశ్రమ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. మెను ప్రకారం భోజనం పెడుతున్నారాలేదని విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదిలో సెలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. వంద రోజుల ప్రణాళికతో ముందుకు వెల్లాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో పరిశుభ్రతను పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విధ్యార్థులు పోటిపడి చదువుకొవాలని మంచి మార్కులు సాధించాలన్నారు. ఆయన వెంట ప్రదానోపాధ్యాయుడు గోపి ఉన్నారు. రికార్డులు తనిఖీ చేశారు.

లంబాడీలను ఎస్టీల నుండి తొలగించాలని వినతి



తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న గిరిజన నాయకులు

బెజ్జూర్ జనవరి 04 మనం న్యూస్ ః లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొరుతూ గురువారం తహశీల్దార్ రఘునాథ రావుకు గిరినజ జెఎసీ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. 1956లో కేవలం 9 తెగలను మాత్రమే ఎస్టీ జాబితాలో చేర్చారని, అందులో లంబాడీలు లేరని వారిని వెంటనే ఎస్టీ జాబితా నుండి తొలగించాలని వినతిలో పెర్కొన్నారు. లంబాడీలకు ఎస్టీ కుల సర్టిపికెట్లు జారీ చేయకూడని కొరారు. ఎజెన్సిలో భూములకు పట్టాలు చేయకూడని కొరారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన జెఎసీ నాయకులు కోర్తే శంకర్, తిరుపతి, సకారాం, తదితరులు పాల్గొన్నారు.

టిఆర్‌టీ కోచింగ్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పుస్తకాలు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ జనవరి 04 మనం న్యూస్ ః టిఆర్‌టి పరిక్ష రాసే అభ్యార్థులు మంచి మార్కులు సాధించి ఉద్యోగం సాధించాలని ఎమ్మెల్యే కోనేరు కొనప్ప అన్నారు. గురువారం ఎస్పీయ క్లబ్‌లో కోనేరు చారిటేబుల్ ట్రస్టు ఆద్వర్యంలో టిఆర్‌టి కోచింగ్ పుస్తకాలను పంపిణి చేశారు. టిఆర్‌టీలో మంచి పట్టు సాధించడానికి నిపునులైన వారితో టిఆర్‌టీ కోచింగ్ పుస్తకాలను ముద్రించినట్లు ఆయన తెలిపారు. వీటిని అభ్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని కొరారు. టిఆర్‌టి రాసే అభ్యార్థుల కోసం ఉచితంగా ఈ పుస్తకాలు పంపిణి చేస్తున్నామన్నారు. టిఆర్‌టిలో నియోగజకర్గం నుండి ఎక్కువ మంది ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అభ్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు.

ఇప్పటికింకా నా వయస్సు....







వెటరన్స్ క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న అతిథులు

రామకృష్ణాపూర్, జనవరి 4, (మనం న్యూస్) : వారంతా మనుమలు, మనుమరాళ్ళతో ఆడుకోవాల్సిన వయస్సు వారు... కనీసం నడవడానికి కూడా సహకరించదేమో అనేంత వయస్సువారిది... కానీ ఓ సినీ కవి చెప్పినట్లు ''ఇప్పటికింకా నా వయస్సు నిండా పదహారే'' అన్నట్లుగా వారు కేరింతలతో ఆటల్లో పాల్గొన్నారు. యువకులనే ఛాలెంజ్ చేస్తూ... మాతో పోటీకి వస్తారా అని కవ్విస్తూ పరుగులు తీశారు. ఇదంతా రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలోని సందడి. ఎంతో ఉత్సహంగా, అంతకు మించిన ఉల్లాసంగా వృద్ధ క్రీడాకారులు పాల్గొంటున్న అథ్లెటిక్స్ పోటీలు అందరికి కన్నుల విందు చేస్తున్నాయి. హైదరాబాద్ నుండి వచ్చిన మలిరెడ్డి విజయరామ చంద్రారెడ్డి అనే 95 సంవత్సరాల వృద్ధుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ వయస్సులో మీరు పోటీలకు ఎలా సన్నద్ధమెయ్యారని ప్రశ్నించిన యువకులకు ఆయన సవాల్ చేశారు. నాతో పరిగెడతారా... కరాటే చేస్తారా... అంటూ యువతనే ఉత్సహపరిచారు. నేను ముసలివాడిననుకున్నారా అంటూ సరదాగా కబుర్లాడారు. చంద్రారెడ్డికి ఇద్దరు కుమార్తెలు విజయలక్ష్మీ, శాంతకుమారి లతోపాటు, కుమారుడు నరేంద్రనాథ్‌రెడ్డి లు ముగ్గురు కూడా జడ్జిలుగా రిటైరు అయ్యారు. మనుమడు శశాంత్‌రెడ్డి ప్రస్తుతం అనంతపూర్‌లోన్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్నారు. తాను మల్లయుద్ధం, కరాటేలు సాధన చేశానని, విటితోపాటు రోజు తన 50 ఎకరాల పొలంలో వ్యవసాయ పనుల్లో పాల్గొనేవాడనని, ఇదే తన ఫిట్‌నెస్ మంత్రమని చంద్రారెడ్డి బోసనోటితో చెప్పారు. 1923వ సంవత్సరం మే 21న తాను పుట్టానని చంద్రారెడ్డిచెప్పారు. అలాగే సంగారెడ్డి (మెదక్) నుండి వచ్చిన రిచైన్ బెంజిమెన్ అనే 75 ఏళ్ల మహిళ అథ్లెట్ కూడా తానేమీ తక్కువ కాదంటూ ఉత్సహంగా జావలిన్ త్రో తోపాటు, వంద, రెండు వందల మీటర్ల పరుగు పందెంలో పాల్గొంది. తాను చిన్నప్పటి నుండే స్పోర్ట్స్ ఉమెన్ని కావడం వల్ల ఇప్పటి కూడా తనకు క్రీడలమీద మక్కువ ఉందని తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా వెటరన్ పోటీలు జరిగినా వెళ్తానని చెప్పింది. తన లాంటి వాళ్ళకి ఇలాంటి పోటీలు కొత్త ఉత్సహాన్ని ఇస్తాయని బెంజిమిన్ సంతోషం వ్యక్తం చేసింది. కాగా వీరిని ఉత్సాహ పరిచేందుకు విప్ నల్లాల ఓదేలు పలువురు వెటరన్స్‌కి ప్రశంసా పత్రాలు అందజేశారు.





రడీటూ ఫైట్ అంటున్న 95 ఏళ్ల చంద్రారెడ్డి






చంద్రారెడ్డితో యువకుల సెల్ఫీ



మార్కెట్ మాయగాళ్లు



మంచిర్యాల, జనవరి 4, (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలో కూరగాయాల మార్కెట్‌లో అనేక ఏండ్ల తరబడి దళారీ వ్యవస్థ కొనసాగుతుంది. కొంత మంది దళారులు రైతుల అమాయకత్వాన్ని అసరా చేసుకోని వారి వద్ద తక్కువ ధరకు కూరగాయాలు కొనుగోలు చేసి వాటిని నిలువ ఉంచి, ఎక్కువ ధరకు అమ్ముతూ ఇటూ రైతులకు, అటూ వినియోగధారులు నష్టం కలిగే విధంగా వ్యవహరిస్తున్నారు. మంచిర్యాల కూరగాయాల మార్కెట్‌లో ప్రభుత్వాలు మారిన, పాలకులు మారినా ఈ వ్యవస్థను పూనాదులు కలిగించే నాయకులు కానీ, అధికారులు కానీ చోటు చేసుకోలేదు. మంచిర్యాల జిల్లా కేంద్రం అయినందున కూరగాయాల మార్కెట్‌కు జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి ప్రతి రోజు రాత్రి 2 గంటల నుండి మొదలు కొని, ఉదయం 5 గంటల వరకు కూరగాయాలకు మంచిర్యాల మార్కెట్‌కు తరలించి అమ్మకాలు సాగిస్తుంటున్నారు. ప్రతి రోజు టమాట సుమారు 12 నుండి 15 టన్నులు, వంకాయలు 2 నుండి 5 టన్నుల, క్యాబేజి 1 నుండి 2 టన్నులు, మిర్చి 2 నుండి 3 టన్నులు, క్యారెట్ 1 నుండి 2 టన్నులు, చిక్కుడు 2 నుండి 5 టన్నులు, కొత్తిమీరు 2 నుండి 4 టన్నులు, ఆకుకూరలు 3 నుండి 5 టన్నుల ఇంకా అనేక వివిధ రకాల కూరగాయాలు ప్రతి నిత్యం ఇక్కడి కూరగాయాల మార్కెట్‌కు రైతులు తరలిస్తుంటారు. ఇక్కడ ఉండే దళారులు వారిని మచ్చిక చేసుకోని వారి నుండి కూరగాయాలు కొనుగోలు చేసి ఒక్క రోజుకే రెండు నుండి మూడు లక్షల రూపాయాల కమీషన్ రూపంలో లాభాలు ఆర్జిస్తుంటారని అంచనా. ఇటువంటి తరుణంలో రైతుల నుండి సేకరించిన కూరగాయాలపైన 10 నుండి మొదలు కోని 30 శాతం కమీషన్లు రూపంలో ఇతరులకు కూరగాయాలను అమ్మకాలు జరుగుతుంటాయి. అటు తరువాత ఈ కూరగాయాలు వినియోగదారులకు మరింత అధిక ధరలతో అమ్మకాలను కొనసాగిస్తుంటారు. ఈ విధానం వల్ల అటూరైతులు, ఇటూ వినియోగదారులు నష్టపోతునే ఉన్నారు. మంచిర్యాల మార్కెట్‌కు జిల్లాలోని ఒంటి మామిడి, అదిలాబాద్, రెబ్బెన, గుడిపేట, నంన్మూర్, రాపల్లి, ముల్కల్ల, నర్సింగూర్, హాజీపూర్, ర్యాలీఘడ్‌పూర్, తాండూర్, చెన్నూర్, అన్నారం తదతర ప్రాంతాల నుండి కూరగాయాలను మంచిర్యాల మార్కెట్‌పైన రైతులు ఆధారపడి ఉంటారు. అదే విధంగా నిజమాబాద్, అనంతపూర్, కర్నూల్ నుండి సైతం మంచిర్యాల మార్కెట్‌కు కూరగాయాలను తరలిస్తుంటారు. ఇటువంటి పరిస్థితుల్లో మంచిర్యాల మార్కెట్‌పైన కొన్ని వేల మంది వినియోగదారులు ప్రతి నిత్యం కొనుగోలును సాగిస్తుంటారు. దీనిని అసరాగా చేసుకోని కొంత మంది దళారులు అనేక సంవత్సరాలుగా రైతులను మోసం చేస్తున్నారు. ఈ దళారులు కొంత మంది ఎజెంట్‌లను నియమించుకోని మార్కెట్‌ను గుప్తాధిపత్యంగా అమ్మకాలను కొనసాగిస్తున్న వైనం మంచిర్యాలలో చోటు చేసుకుంది. అదే విధంగా రైతులు ఒక వేళ కూరగాయాల మార్కెట్‌లో రోజు వారి అమ్మకాలను కొనసాగించకుండా అనేక విధాలుగా అడ్డకుంలను విధిస్తుంటారు. అమ్మకాలు కొనసాగించనట్లయితే వారికూరగాయాలను ఎజెంట్‌ల ద్వారా విసిరిగొట్టడం వారిని భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుంది. అదే విధంగా మార్కెట్‌ను ఒక ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో తీసుకోవడం వల్ల మున్సిపాలిటికి వచ్చే ఆదాయం తగ్గుతుంది. రోజు రోజుకు కొన్ని వేళలో మున్సిపాలిటికి వచ్చే ఆదాయాన్ని కోల్పోవడం వల్ల మంచిర్యాల మున్సిపాలిటి నష్టపోయే ప్రమాదం ఉంది. కేవలం కొంత మంది తైబజార్ వ్యక్తులు ఈ మార్కెట్‌పై కొం తరుసుము చెల్లిస్తుం టారు. మార్కెట్ గుప్తాధిపత్యం కొందరి చేతుల్లోనే కొనసాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఏండ్ల తరబడి దళారీ వ్యవస్థ కొనసాగడం వల్ల దళారులు కొట్లు సంపాదిస్తున్నారు కానీ, రైతుల జీవితాలు బాగు పడడడం లేదు. ఇప్పటికైనా అధికారులు చోరవ తీసుకోని మంచిర్యాల కూరగాయాల మార్కెట్‌పై ఆధారపడి ఉన్న రైతులకు చేయూ తను ఇచ్చి వారిని ఆదుకోవాలని వాపోతున్నారు. అదే విధంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పోశన్న భీమిని మండలం రైతు... పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు

రాత్రి 2 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు మంచిర్యాల మార్కెట్‌కు వచ్చి కూరగాయాల అమ్మకాలను కొనసాగిస్తుంటాను. క్వింటాల్‌కు తక్కువ ధరకే తీసుకుంటారు. అధికారులు చొరవ తీసుకోని తాము చెల్లించే పంటకు అధికారులే గిట్టుబాటు ధర కల్పించాలి. రాత్రి, పగలు ఎంతో కష్టపడితే కూరగాయాలు పండుతాయి. మార్కెట్‌కు వస్తే అనుకున్న ధర రావడంలేదు.



మంచిర్యాల వినియోగదారులు నల్ల రవి... కూరగాయాలు కొనుగోలు చేయడం ఇబ్బందిగా మారింది

దళారులు నిర్ణయించిన ధరనే మార్కెట్‌లో కొనసాగుతుంది. దళారీ వ్యవస్థను రద్దు చేసి, అధికారులు తగిన చొరవ తీసుకోవాలి.



అటూ రైతులకు, ఇటూ వినియోగదారులకు కూరగాయాల ధరలు ఇబ్బందిగా మారింది. అధికారులు రైతుబజార్లను నిర్వహించి, రైతులకు గిట్టుబాటు అందే విధంగా చొరవ తీసుకోని దళారీ వ్యవస్థను రద్దు చేయాలి.

ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్‌ను చరవాణీ ద్వారా వివరణ కొరగా ఆయన ఏటువంటి సమాధానం ఇవ్వలేదు.




కోనరావుపేటలో నిరుపయోగంగా ఉన్న స్త్రీశకి, ఉపాధి హామీ భవనం

లక్షలు వెచ్చించారు...

లక్షణంగా వదిలేశారు...

కోనరావుపేట, జనవరి 4 (మనం న్యూస్): మారుమూల గ్రామాల్లో ప్రజలకు మెరుగైనా సేవలందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ భవనాలు లక్షల వ్యయంతో నిర్మిస్తే, అవి కాస్త నిరుపయోగంగా మారాయి. స్వశక్తి సంఘాల మహిళలు సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు, అదేవిధంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం సిబ్బంది, అధికారుల కార్యాలయం నిరుపయోగంగా మారింది. నాలుగేళ్ల క్రితం యంజిఎన్ ఆర్, ఈజీఎస్ సంయుక్తంగా మంజూరు చేసిన రూ.32 లక్షలతో స్త్రీశక్తి, ఉపాధి హామి పథకం భవన సముదాయాన్ని నిర్మించారు. కాగా నిర్మాణం పనులు పూర్తి చేసుకోని, గత యేడాది కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే రమేశ్‌బాబు చేతుల మీదుగా డిసెంబర్ 3, 2016లో ప్రారంభం జరిగింది. అప్పటి నుంచి అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో ఆ భవనానికి కరెంట్ కనెక్షన్ ఇవ్వలేదు. దీంతో కార్యాలయాల నిర్వహణ సాధ్యం కాకపోవడంతో, భవనం నిరుపయోగంగా మారి చెట్లు, విషపురుగులకు నిలయంగా మారింది.



ముళ్లపొదలో పడి ఉన్న కిటికి

కోనరావుపేట మండల కేంద్రంలో స్త్రీశక్తి, ఉపాధి హామి భవనం సముదాయం నిరుపయోగంగా మారింది. అన్ని పనులు పూర్తి చేసుకోని, ప్రారంభం చేసుకున్న ఎవరికి ఉపయోగ పడకుండా ఆధ్వాన్నంగా మారింది. స్వశక్తి సంఘ సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేందుకు నిజామాబాద్ గ్రామంలో సమావేశాలు నిర్వహిస్తుండగా, ఉపాధి హామి పథకం సిబ్బంది ఎంపీడీవో కార్యాలయంలో

కరెంట్ కనెక్షన్ ఇవ్వని సెస్ అధికారులు పట్టించుకోని పాలకులు, అధికారులు



నిరుపయోగ ంగా మారిన బోరు

అరకొర వసతులతో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామానికి దూరంగా గుట్ట ప్రాంతంలో స్త్రీ శక్తి భవనం నిర్మించడంతో యేడాదిగా నిరుపయోగంగా ఉండగా, చెట్లు, పిచ్చిమొక్కలు, విషపురుగులకు నిలయంగా మారింది. అంతే



కాకుండా గోడలకు పగుళ్లు ఏర్పడి, కిటికిలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కాగా సెస్ అధికారులు ఆ భవనానికి కరెంట్ కనెక్షన్ ఇవ్వకపోవడం, వారి నిర్లక్ష్యానికి నిదర్శంగా నిలుస్తుంది. బోరు సైతం ఉన్నప్పటికి నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, భవనాన్ని వినియోగంలోకి తీసుకరావాలనీ మహిళ సంఘ సభ్యులు, ఉపాధి హామి సిబ్బంది కోరుతున్నారు.

మోడల్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, జనవరి 4, మనంన్యూస్ః ఎల్లారెడ్డిపేట మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన మోడల్ పోలీస్‌స్టేషన్‌ను ఐటీ మంత్రి కేటీఆర్ గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్లలోని రెండవ మోడల్ పోలీసుస్టేషన్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అధునాతన పోలీసు భవనంలో రిసెప్షన్ కౌంటర్, లాకప్, ఆయుధ గాడి, సెంట్రీ పోస్టులతో కూడిన సౌకర్యాలు కేటీఆర్ పరిశీలిం





చారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల దృష్ట్యా మోడల్ ఠాణాలు ఏర్పాటుచేస్తున్నామని, ప్రజల సమస్యలు ఆర్జీలు స్వీకరించారు. రాచర్ల బొప్పపూర్ కేసీఆర్ కాలనీలో రోడ్డు మార్గం లేనందున కాలనీలో బాధితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. జర్నలిస్టులు డబుల్ బెడ్‌రూంల గూర్చి ప్రశ్నించగా అక్రిడేషన్ ఉన్న అభ్యర్థులందరికి డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి, అడిషనల్ ఎస్పీ రవీందర్, యస్‌బి డీఎస్పీ నరహరి, సిరిసిల్ల పట్టణ సీఐ శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట సీఐ రవీందర్, యస్ఐ శ్రీనివాస్‌గౌడ్, వెంకటకృష్ణ, ఎస్ఐలు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు తోట ఆగయ్య, సర్పంచ్ మమత, వెంకట్‌రెడ్డిలు ఉన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఇల్లందకుంట –మనం న్యూస్ (జనవరి 4)ః తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడకల గదుల నిర్మాణం కొరకు మండలంలోని శ్రీరాములపల్లి, బూజునూరు,చిన్నకోమటిపల్లి గ్రామాలలో రాష్ట్ర ఆర్థిక ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ గురువారం శంఖుస్థాన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటెల మాట్లాడుతూ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శం అన్నారు. రైతుకు 24 గంటలు విధ్యుత్ ,ఆడబిడ్డలకు కట్నంగా 75వేల రూపాయలు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఇవ్వడం టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన 200 రూపాయల పించన్ లు టిఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి రూపాయలు చేసిందన్నారు. ఇండ్లు లేని పేదలకు పైసా ఖర్చులేకుండా డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. శ్రీరాములపల్లి 25,చిన్నకోమటిపల్లిలో 50, బుజునూరు గ్రామంలో 50 మొత్తం 125 ఇండ్లనుర నిర్మించి ఇస్తుందన్నారు. అలాగే సిసి రోడ్లు ,డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఆరు నెలల్లో పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థాన చైర్మెన్ ఎక్కటి సంజీవరెడ్డి, మార్కెట్ చైర్మెన్ పింగిలి రమేష్ , సర్పంచ్ మండల పద్మ మల్లయ్య, పొనగంటి మల్లయ్య,ఎంపిటిసి ,ఇంజం వెంకటస్వామి,సంజీవరెడ్డి, బుర్ర రమేష్ తదితరులు ఉన్నారు.



భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?

1. గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
 1) సింగ్‌భమ్ - జార్ఖండ్
 2) బైలదిల్ల - చత్తీస్‌గఢ్
 3) కియోంజహార్ - పశ్చిమ బెంగాల్
 4) కుద్రేముఖ్ - కర్ణాటక
2. భారతదేశంలో అధికంగా లభించే ముడి ఇనుప ఖనిజం ఏది?
 1) హెమటైట్ 2) మాగ్నటైట్
 3) లియొనైట్ 4) సిడరైట్
3. ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిగుండాల దేనికి ప్రసిద్ధి?
 1) మాంగనీసు 2) రాగి
 3) బాక్సైట్ 4) గ్రాఫైట్
4. బ్యాటరీల తయారీలో ఉపయోగించే ఖనిజం?
 1) సీసం 2) రాగి
 3) మాంగనీస్ 4) రాతినార
5. భారత్ నుంచి ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశం ఏది?
 1) యూఎస్ఏ 2) ఇంగ్లండ్
 3) దక్షిణాఫ్రికా 4) జపాన్
6. ఏ ఖనిజం నుంచి అల్యూమినియం తయారుచేస్తారు?
 1) మాంగనీస్ 2) బాక్సైట్
 3) క్రోమైట్ 4) ముగ్గురాయి
7. బాక్సైట్ గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి?
 గనులు / రాష్ట్రం
 i. కమ్మన గండి a) ఒడిశా
 ii. కలహండి b) మధ్యప్రదేశ్
 iii. కొల్హాపూర్ c) కర్ణాటక
 iv. కాట్నీ d) మహారాష్ట్ర
 1) i-c, ii-d, iii-b, iv-a
 2) i-c, ii-a, iii-b, iv-d
 3) i-c, ii-a, iii-d, iv-b
 4) i-d, ii-a, iii-b, iv-c
8. సెరామిక్ వస్తువుల తయారీలో ఉపయోగించే ముడి సరుకు?
 1) అభ్రకం 2) గ్రానైట్
 3) ఫెల్డ్‌స్పార్ 4) బెరైటీస్
9. వైద్య అవసరాల కోసం ఉపయోగించే ఖనిజం?
 1) ఫెల్డ్‌స్పార్ 2) మాంగనీస్
 3) సున్నపురాయి 4) బెరైటీస్
10. బాక్సైట్ నిల్వలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
 1) జార్ఖండ్ 2) ఒడిశా
 3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్
11. కిందివాటిలో విద్యుత్ నిరోధకం ఏది?
 1) అభ్రకం 2) అల్యూమినియం
 3) రాగి 4) వెండి
12. బైలదిల్ల దేనికి ప్రసిద్ధి?
 1) రాగి 2) బొగ్గు
 3) ఇనుము 4) బాక్సైట్
13. మండి దేనికి ప్రసిద్ధి?
 1) జిప్సం 2) రాతి ఉప్పు
 3) కియోనైట్ 4) ఫాస్పేట్
14. జిప్సంను అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
 1) జార్ఖండ్ 2) చత్తీస్‌గఢ్
 3) ఒడిశా 4) రాజస్థాన్
15. భారత్‌లో జిర్కోనియం లభించే ప్రాంతం?
 1) విశాఖ తీరం 2) కేరళ తీరం
 3) ముంబై తీరం 4) గుజరాత్ తీరం
16. థోరియం ఏ ఖనిజం నుంచి లభిస్తుంది?
 1) యురేనియం 2) టిటానియం
 3) జిర్కోనియం 4) మోనజైట్
17. భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?
 1) నహర్ కాటియా 2) అంకాలేశ్వర్
 3) దిగ్బాయ్ 4) నవగావ్
18. ఖేత్రి గనులు దేనికి ప్రసిద్ధి?
 1) రాగి 2) బాక్సైట్
 3) బంగారం 4) అభ్రకం
19. కిందివాటిలో సరికాని జత ఏది?
 1) నహర్ కాటియా - అసోం
 2) జ్వాలాముఖి - గుజరాత్
 3) మిడ్నాపూర్ - పశ్చిమ బెంగాల్
 4) లప్‌టంగ్ పుంగ్ - అరుణాచల్‌ప్రదేశ్
20. ఆంధ్రప్రదేశ్‌లోని ముక్కాముల ఇసుక దిబ్బల్లో లభించే ఖనిజం ఏది?
 1) థోరియం 2) జిర్కోనియం
 3) యురేనియం 4) ఇల్మనైట్
21. పిచ్‌బ్లెండ్ ముడి ఖనిజం నుంచి లభించేది?
 1) జిర్కోనియం 2) యురేనియం
 3) థోరియం 4) టైటానియం
22. యురేనియం లభించే జాదుగూడ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
 1) బిహార్ 2) రాజస్థాన్
 3) మధ్యప్రదేశ్ 4) జార్ఖండ్
23. చమురుశుద్ధి కర్మాగారాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
 1) కొయలీ - గుజరాత్
 2) బోంగైగావ్ - అసోం
 3) బదొని - జార్ఖండ్
 4) హల్దియా - పశ్చిమ బెంగాల్
24. చమురు లభించే ప్రాంతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
 1) రుద్రసాగర్ - ఒడిశా
 2) అంకాలేశ్వర్ - గుజరాత్
 3) మొరాన్ - అసోం
 4) నారీమనం - తమిళనాడు
25. మానవుడు ఉపయోగించిన తొలి లోహం ఏది?
 1) వెండి 2) జింక్
 3) రాగి 4) సీసం
26. లిగ్నైట్ రకపు బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి చెందిన గనులు ఏవి?
 1) రాణీగంజ్ 2) కొత్తగూడెం
 3) ఝరియా 4) నైవేలీ
27. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
 1) ఝరియా - జార్ఖండ్
 2) రాణీగంజ్ - పశ్చిమబెంగాల్
 3) తాల్చేర్ - ఛత్తీస్‌గఢ్
 4) పెంచ్ లోయ - మధ్యప్రదేశ్
28. దేశంలో మొదటి బొగ్గు గని ఏది?
 1) రాణీగంజ్ 2) ఝరియా
 3) తాల్చేర్ 4) డాల్టన్‌గంజ్
29. దేశంలో అతిపెద్ద బొగ్గు గని ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జాగ్రఫీ

 1) కోర్బా 2) డార్జిలింగ్
 3) ఝరియా 4) సింగ్రౌలి
30. మనదేశంలో ఎక్కువగా లభించే బొగ్గు రకం ఏది?
 1) లిగ్నైట్ కోల్
 2) బిట్యుమినస్ కోల్
 3) ఆంత్రసైట్ కోల్ 4) పీట్
31. కోలార్, హట్టి గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
 1) వజ్రాలు 2) రాగి
 3) వెండి 4) బంగారం
32. పెన్సిల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
 1) గ్రానైట్ 2) గ్రాఫైట్
 3) ఫాస్పేట్ 4) డోలమైట్
33. థోరియం ఎక్కువగా లభించే రాష్ట్రం ఏది?
 1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
 3) కేరళ 4) మహారాష్ట్ర
34. ద్రవ బంగారం అని దేన్ని పిలుస్తారు?
 1) పెట్రోలియం 2) ప్లాటినం
 3) పైరైన్ 4) థోరియం
35. కిందివాటిలో గోండ్వానా బొగ్గు గనులు ఉన్న రాష్ట్రమేది?
 1) తమిళనాడు 2) మధ్యప్రదేశ్
 3) మేఘాలయ 4) హిమాచల్‌ప్రదేశ్
36. ఉదయ్‌పూర్ జిల్లాలోని జావర్ గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
 1) సీసం 2) బాక్సైట్
 3) జింక్ 4) బంగారం
37. మధ్యప్రదేశ్‌లోని పన్నా దేనికి ప్రసిద్ధి?
 1) వజ్రాలు 2) ఇల్మనైట్
 3) బాక్సైట్ 4) డోలమైట్
38. భంటిండా చమురు శుద్ధి కర్మాగారం ఉన్న రాష్ట్రం?
 1) అసోం 2) గుజరాత్
 3) మహారాష్ట్ర 4) పంజాబ్
39. చమురుశుద్ధి కర్మాగారాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
 1) జామ్‌నగర్ - గుజరాత్
 2) నుమాల్‌గిరి - కేరళ
 3) పానిపట్ - హరియాణా
 4) బినా - మధ్యప్రదేశ్
40. కిందివాటిలో కియోంజహార్ మాంగనీస్ గనులు ఉన్న రాష్ట్రం?
 1) ఒడిశా 2) జార్ఖండ్
 3) పశ్చిమబెంగాల్ 4) బిహార్
41. స్టెయిన్‌లెస్ స్టీల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
 1) డోలమైట్ 2) క్రోమైట్
 3) అల్యూమినియం 4) జింక్
42. కిందివాటిలో అణు ఖనిజం కానిది ఏది?
 1) జిర్కోనియం 2) ఇల్మనైట్
 3) బొగ్గు 4) టిటానియం
43. కిందివాటిలో అలోహ ఖనిజం కానిది ఏది?
 1) మాంగనీస్ 2) మైకా
 3) ముగ్గురాయి 4) రాతినార
44. కిందివాటిలో మెరిసే ఖనిజం ఏది?
 1) సున్నపురాయి 2) నికెల్
 3) టంగ్‌స్టన్ 4) మైకా
45. అత్యంత నాణ్యమైన బొగ్గు ఏది?
 1) ఆంత్రసైట్ 2) బిట్యుమినస్
 3) లిగ్నైట్ 4) పీట్
46. బ్రౌన్‌కోల్ అని దేన్ని పిలుస్తారు?
 1) బిట్యుమినస్ 2) పీట్
 3) లిగ్నైట్ 4) ఆంత్రసైట్
47. బంగారం ఏ శిలల్లో లభిస్తుంది?
 1) అవక్షేప శిలలు 2) బసాల్ట్ శిలలు
 3) క్వార్ట్జ్ శిలలు 4) నీస్ శిలలు
48. కాంబె చమురు క్షేత్రాలు ఉన్న రాష్ట్రం?
 1) అసోం 2) మహారాష్ట్ర
 3) ఒడిశా 4) గుజరాత్
49. కిందివాటిలో రాతినార అని దేన్ని పిలుస్తారు?
 1) జనపనార 2) సున్నపురాయి
 3) ఆస్‌బెస్టాస్ 4) డోలమైట్
50. ఇనుప గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.
 గనులు / రాష్ట్రం
 i. సేలం a) మహారాష్ట్ర
 ii. కోజికోడ్ b) తమిళనాడు
 iii. కమ్మన్‌గండి c) కేరళ
 iv. రత్నగిరి d) కర్ణాటక
 1) i-a, ii-d, iii-b, iv-c
 2) i-c, ii-d, iii-b, iv-a
 3) i-c, ii-a, iii-d, iv-b
 4) i-b, ii-c, iii-d, iv-a
51. ఇనుప ఖనిజ గనులకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
 1) మయూర్‌భంజ్ - ఒడిశా
 2) చిత్రదుర్గ్ - కర్ణాటక
 3) సుందర్‌గఢ్ - పశ్చిమబెంగాల్
 4) చంద్రాపూర్ - మహారాష్ట్ర
52. భాండారా క్రోమైట్ గని ఉన్న రాష్ట్రం?
 1) కర్ణాటక 2) బిహార్
 3) ఒడిశా 4) మహారాష్ట్ర
53. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.
 బొగ్గు గనులు / రాష్ట్రం
 i. చంద్రలోయ a) మేఘాలయ
 ii. మాకుమ్ b) ఉత్తరప్రదేశ్
 iii. ధర్మగిరి c) హిమాచల్‌ప్రదేశ్
 iv. నామ్‌చిక్ d) అసోం
 1) i-b, ii-a, iii-d, iv-c
 2) i-b, ii-d, iii-a, iv-c
 3) i-c, ii-d, iii-a, iv-b
 4) i-c, ii-a, iii-d, iv-b
54. చమురు లభించే మూమ్‌భాగ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
 1) త్రిపుర 2) అసోం
 3) గుజరాత్ 4) మహారాష్ట్ర
55. కిందివాటిలో పశ్చిమ బెంగాల్‌కు చెందని బొగ్గు గని ఏది?
 1) డార్జిలింగ్ 2) బుర్ద్వాన్
 3) హజారీబాగ్ 4) పురూలియా
56. కోసంబ చమురు లభించే ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
 1) మహారాష్ట్ర 2) గుజరాత్
 3) త్రిపుర 4) అసోం
57. వార్ధా లోయ ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
 1) జింక్ 2) బొగ్గు
 3) రాగి 4) అభ్రకం
58. కిందివాటిలో ఒడిశాకు చెందని బొగ్గు గని?
 1) చిరిమిరి 2) సుందర్‌గఢ్
 3) సంబల్‌పూర్ 4) హిమగిరి
59. హీరా, పొన్న చమురు బావులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
 1) అసోం 2) పశ్చిమ బెంగాల్
 3) అరుణాచల్‌ప్రదేశ్
 4) మహారాష్ట్ర
60. డేగనా ప్రాంతం ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
 1) బొగ్గు 2) చమురు
 3) టంగ్‌స్టన్ 4) నికెల్

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 4;	6) 2;	7) 3;	8) 3;
9) 4;	10) 2;	11) 1;	12) 3;
13) 2;	14) 4;	15) 2;	16) 4;
17) 3;	18) 1;	19) 2;	20) 4;
21) 2;	22) 4;	23) 3;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 1;
29) 3;	30) 2;	31) 4;	32) 2;
33) 3;	34 1;	35) 2;	36) 3;
37) 1;	38) 4;	39) 2;	40) 1;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 1;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 4;	51) 3;	52) 4;
53) 3;	54) 1;	55) 3;	56) 2;
57) 2;	58) 1;	59) 4;	60) 3.

మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?

1. కిందివారిలో మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేని వారెవరు?
1) ఎన్నికైన సభ్యులు
2) కోఆప్షన్ సభ్యులు
3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు
4) మండలానికి చెందిన సర్పంచ్‌లు

2. పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నియంత్రిస్తుంది?
1) సిబ్బంది నియామకం
2) అకౌంట్ల తనిఖీ
3) నిధుల మంజూరు 4) పైవన్నీ

3. స్థానిక స్వపరిపాలనను ఒక రాష్ట్ర అంశంగా ఏ చట్టంలో పేర్కొన్నారు?
1) మింటో మార్లే చట్టం - 1909
2) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ చట్టం - 1919
3) భారత ప్రభుత్వ చట్టం - 1935
4) భారత స్వాతంత్య్ర చట్టం - 1947

4. ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం?
1) అశోక్ మెహతా కమిటీ
2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
3) వసంతరావ్ నాయక్ కమిటీ
4) రాజమన్నార్ కమిటీ

5. కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం - 1992కి సంబంధించిన అంశం ఏది?
1) వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ప్రాథమిక విద్య, సామాజిక అడవులు లాంటి అనేక అంశాలు చేర్చారు
2) నిర్దేశించిన సమయంలో అన్ని స్థానాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన
3) పంచాయతీల్లోని స్థానాల్లో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయింపు
4) పంచాయతీ సభ్యుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం తీసుకురావడానికి వారికి జీతం ఇవ్వడం

6. జతపరచండి
జాబితా-1
i) సామాజికాభివృద్ధి పథకం
ii) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం
iii) పంచాయతీరాజ్ వ్యవస్థ
iv) నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ
జాబితా - 2
a. 1959 అక్టోబర్ 2
b. 1993 ఏప్రిల్ 24
c. 1952 అక్టోబర్ 2
d. 1953 అక్టోబర్ 2
1) a-iv, b-iii, c-ii, d-i
2) a-iii, b-iv, c-i, d-ii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-i, c-iv, d-ii

7. భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
1) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో ఒక స్వతంత్ర స్థాయిని కలిగి ఉండటం
2) స్థానిక ప్రభుత్వ సంస్థల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు
3) స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది
4) స్థానిక సంస్థల ఎన్నికలను ఒక కమిషన్ నిర్వహిస్తుంది

8. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో అశోక్ మెహతా కమిటీ సిఫారసు కానిది ఏది?
1) పంచాయతీరాజ్‌లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొనడం
2) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
3) రాజ్యాంగపరమైన రక్షణ
4) జిల్లా పరిషత్‌లకు పరిమిత అభివృద్ధి కార్యక్రమ విధులు

9. పెసా చట్టం - 1996ను ఎవరి సిఫారసుల మేరకు రూపొందించారు?
1) దిలీప్‌సింగ్ భూరియా
2) దంత్‌వాలా 3) వివిస్ రమాదేవి
4) ఎం.టి.రాజు

10. జిల్లా ప్రణాళికా కమిటీ గురించి ఏ రాజ్యాంగ ప్రకరణలో పేర్కొన్నారు?
1) 243 (ఎ) 2) 243 (జెడ్ బి)
3) 243 (జెడ్ సి) 4) 243 (జెడ్ డి)

11. కిందివాటిలో సరైన జత ఏది?
ఎ) అశోక్ మెహతా కమిటీ - రెండంచెల వ్యవస్థ
బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ - న్యాయ పంచాయతీలు
సి) హన్మంతరావు కమిటీ - జిల్లా ప్రణాళిక
డి) దంత్‌వాలా కమిటీ - బ్లాక్ లెవల్ ప్రణాళిక
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, బి, సి, డి 4) పైవేవీకావు

12. పంచాయతీల పనితీరు బలహీనపడటానికి కారణం?
1) నిర్ణీత కాలానికి సక్రమంగా ఎన్నికలు నిర్వహించకపోవడం
2) విధులను సక్రమంగా నిర్వహించకపోవడం
3) అవసరమైన విధులు, నిధులను అధికారులకు ఇవ్వకపోవడం
4) పైవన్నీ

13. గ్రామసభకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) 1994లో ప్రకరణ 243 (ఎ) పంచాయతీ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఏర్పాటు
2) ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది
3) గ్రామ పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది
4) పైవన్నీ సరైనవే

14. కిందివాటిలో గ్రామపంచాయతీ తప్పనిసరి విధి ఏది?
1) గ్రామ పారిశుధ్య నిర్వహణ
2) జనన, మరణాల నమోదు
3) స్మశాన వాటికల నిర్వహణ
4) పైవన్నీ

15. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచిన అధికరణలోని లేని అంశం ఏది?
1) మూడంచెల పంచాయతీ వ్యవస్థ
2) కుల పంచాయతీల స్థాపన
3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి స్థానాల్లో రిజర్వేషన్
4) రాష్ట్ర ఎన్నికల సంఘాల స్థాపన

16. పంచాయతీరాజ్‌పై అశోక్‌మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్
3) చౌదరి చరణ్‌సింగ్ 4) వీపీ సింగ్

17. 1964లో భారతదేశంలో నెలకొల్పిన తొలి పట్టణాభివృద్ధి సంస్థ ఏది?
1) ఢిల్లీ 2) బాంబే
3) మద్రాస్ 4) హైదరాబాద్

18. కిందివాటిలో గ్రామపంచాయతీ అధికారం ఏది?
1) పన్నులు విధించడం, ఖర్చు చేయడం
2) శాంతిభద్రతలను కాపాడటం
3) ప్రభుత్వం నుంచి గ్రాంటులు పొందే అధికారం ఉంది
4) ప్రభుత్వం అనుమతి పొందిన విధంగా పన్నులు, ఫీజుల వసూళ్లు, ఖర్చు చేయడం



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

పాలిటీ

19. చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు?
1) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
2) స్టేట్ ఆడిట్ సంచాలకులు
3) అకౌంటెంట్ జనరల్
4) ట్రెజరీలు, లెక్కల సంచాలకులు

20. గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?
1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం
2) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉంది
3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది
4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది

21. కిందివాటిలో గ్రామ పంచాయతీ విధించి, వసూలు చేసే పన్ను ఏది?
1) ఆదాయ పన్ను 2) అమ్మకం పన్ను
3) వృత్తి పన్ను 4) ఇంటి పన్ను

22. మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?
1) కార్యనిర్వాహక విభాగం
2) చర్చా విభాగం 3) న్యాయ విభాగం
4) అర్ధ న్యాయ విభాగం

23. సర్పంచ్‌ను ఏ విధంగా తొలగిస్తారు?
1) అవిశ్వాస తీర్మానం
2) మండల పరిషత్ తీర్మానం
3) గ్రామసభ తీర్మానం
4) జిల్లా కలెక్టర్ ఆదేశం

24. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కిందివాటిలో తొలిసారిగా ఏ స్థానిక ప్రభుత్వ వ్యవస్థను అమలు చేశారు?
1) మండల వ్యవస్థ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) మున్సిపల్ వ్యవస్థ 4) పైవన్నీ

25. నోటిఫైడ్ ఏరియా కమిటీ స్థాపన?
1) రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా తన గెజిట్‌లో ప్రకటించాలి
2) మున్సిపల్ కమిషనర్ ఆమోదం తప్పనిసరి
3) జిల్లా కలెక్టర్ ఆమోదం తప్పనిసరి
4) పైవేవీకాదు

26. జిల్లా పరిషత్.. అభివృద్ధి పనులతోపాటు కిందివాటిలో దేనికి కూడా బాధ్యత వహిస్తుంది?
1) నియంత్రణ పనులు
2) సాధారణ నిర్వర్తిత పనులు
3) పై రెండూ 4) పైవేవీ కాదు

27. బల్వంతరాయ్ మెహతా కమిటీని దేని పనితీరును అధ్యయనం చేయడానికి నియమించారు?
1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) గ్రామీణాభివృద్ధి పాలన
4) సమాజాభివృద్ధి కార్యక్రమం

28. కిందివాటిలో ప్రజాస్వామ వికేంద్రీకరణకు జరిగిన ప్రయత్నం ఏది?
1) సమాజాభివృద్ధి కార్యక్రమం
2) జాతీయ విస్తరణ సేవ
3) పంచాయతీరాజ్ వ్యవస్థ 4) పైవన్నీ

29. గ్రామసభకు గ్రామపంచాయతీ సభ్యులను రీకాల్ చేసే అధికారాన్ని ఇచ్చిన రాష్ట్రం?
1) పశ్చిమ బెంగాల్ 2) మధ్యప్రదేశ్
3) కర్ణాటక 4) ఒడిశా

30. పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు?
1) రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం ద్వారా
2) పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా
3) ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా
4) భారత రాజ్యాంగం ద్వారా

31. 73, 74వ రాజ్యాంగ సవరణల ఉమ్మడి లక్షణాలు ఏవి?
1) ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు తప్పనిసరి రిజర్వేషన్లు, బీసీలకు ఐచ్ఛిక రిజర్వేషన్లు
2) స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య ఆదాయ పంపిణీ సూచనకు రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
3) జమ్ముకశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, మణిపూర్‌ల్లోని కొండ ప్రాంతాలకు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాకు, నిబంధన 244లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు ఈ సవరణలు వర్తించవు
4) పైవన్నీ

32. కిందివాటిలో సరైంది ఏది?
1) పంచాయతీరాజ్ సంస్థలను స్ఫూర్తిమంతంగా, స్వయంపోషకత్వంగా, స్వావలంబనతో రూపొందించాలని సర్కారియా సంఘం పేర్కొంది. దేశానికి అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.
2) 1988లో పి.కె.తుంగన్ నాయకత్వంలో రాజీవ్‌గాంధీ ఒక పార్లమెంటరీ ఉప సంఘాన్ని నియమించారు
3) జిల్లా ప్రణాళికల రూపకల్పనలో అనుసరించిన పాలనా రాజకీయ వ్యవస్థ ఏర్పాటును సూచించాలని ఆ ఉప సంఘాన్ని కోరారు
4) పైవన్నీ సరైనవే

33. కిందివాటిలో సరైంది ఏది?
1) మౌర్యుల కాలంలో గ్రామాధికారిని గ్రామణ్ అని 10 గ్రామాలను పరిపాలించే గ్రామాధికారిని దశగ్రామణ్ అని పిలిచేవారు
2) చోళుల పరిపాలన కాలంలో స్థానిక పాలన పటిష్టంగా ఉన్నట్టు మొదటి పరాంతకుడు వేసిన ఉత్తర మేరూర్ శాసనం తెలియజేస్తోంది
3) రాయల్ కమిషన్ సిఫారసుల మేరకు 1909 మింటో - మార్లే సంస్కరణల చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు ప్రతినిధులను ఎన్నుకునే విధానం వచ్చింది
4) పైవన్నీ సరైనవే

34. అశోక్ మెహతా కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1977 డిసెంబర్‌లో అప్పటి జనతా ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సమీక్షించడానికి అశోక్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ 132 సిఫారసులతో 1978 ఆగస్టులో నివేదికను సమర్పించింది.
2) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల పంచాయతీని ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, 15000-20,000 జనాభా ఉన్న గ్రామాలను మండల పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి
3) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేస్తే ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. అశోక్ మెహతా కమిటీ సూచన మేరకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటక, రెండో స్థానం ఆంధ్రప్రదేశ్
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4; 2) 4; 3) 3; 4) 2;
5) 4; 6) 2; 7) 1; 8) 4;
9) 1; 10) 4; 11) 3; 12) 4;
13) 4; 14) 4; 15) 2; 16) 2;
17) 1; 18) 4; 19) 2; 20) 1;
21) 4; 22) 2; 23) 4; 24) 2;
25) 1; 26) 3; 27) 4; 28) 4;
29) 2; 30) 1; 31) 4; 32) 4;
33) 4; 34) 4.

ప్రవేశాలు

ఎన్‌పీటీఐ - నాగ్‌పూర్‌లో పీజీడీసీ కోర్సు

నేషనల్ పవర్ ప్లాంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ - (ఎన్‌పీటీఐ) - నాగ్‌పూర్.. ఏడాది వ్యవధి ఉన్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు (థర్మల్ పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అర్హత: మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఈఈఈ)/పవర్ ఇంజనీరింగ్‌లో బీటెక్/బీఈ లేదా తత్సమానం. ఆయా కోర్సులు ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులే.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ఎన్‌పీటీఐ నాగ్‌పూర్ పేరిట నాగ్‌పూర్‌లో చెల్లేలా తీసిన రూ.1500 డీడీతోపాటు దరఖాస్తు ప్రింటవుట్‌ను 'ద ప్రిన్సిపాల్ డైరెక్టర్, నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్), సౌత్ అంబజారి రోడ్, గోపాల్ నగర్, నాగ్‌పూర్-440022'కు పంపాలి.

ముఖ్య తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు: మే 11, 2018 నుంచి జూన్ 10, 2018 వరకు
ప్రవేశపరీక్ష: జూలై 3, 2018
వెబ్‌సైట్: w

w

ఎఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ధర్మారం హెడ్‌కానిస్టేబుల్ కిషన్



ధర్మారం,మనం న్యూస్ : ధర్మారం మండల పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న మార్కొండ కిషన్ ఎఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి సిఐ ఎడ్ల మహేష్ ఆధ్వర్యంలో గురువారం కిషన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను సిఐతో పాటు ఎస్సై బాబురావు, సిబ్బంది విజయ్,విజయ్ ప్రభాకర్,చైతన్య మరియు స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.

ఎకీన్‌పూర్‌లో పశువైద్య శిబిరం



హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్న దశ్యం

కోరుట్ల రూరల్, జనవరి04(మనం న్యూస్)ః కోరుట్ల మండలంలోని ఎకీన్‌పూర్ గ్రామంలో పశు వైద్య కళాశాల, పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా॥ టి. రఘునందన్ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంద రంగాలుగా పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకల పెంపకం ఎంతో ప్రాముక్యాన్ని చూరగొన్నది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మయ్య, రాజ్‌కుమార్, తుక్కారెడ్డి, పిఎసియస్ చైర్మన్ చీటి వెంకట్రావ్, రాస భూమయ్య, కళాశాల ప్రొఫెసర్లు డా॥ అరుణకుమారి, స్రవంతి, శ్రీకాంత్, మండల పశు వైధ్యాధికారి డా॥ ధీరజ్, నరేంధర్, నాగరాజు, కళాశాల విధ్యార్థిని, విధ్యార్థులు, గ్రామ రైతులు తదితరులు పాల్గోన్నారు.

అయ్యప్ప గురుస్వామికి ఘన సన్మానం

మెట్‌పల్లి, జనవరి 04, మనం న్యూస్: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మల్లాపూర్ మండలం దాంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన బట్టు రవి 19వ సారి దీక్ష తీసుకొని అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమలై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఆలయంలో ఆయనను ఆయ్యప్ప దీక్షపరులు, గురుస్వాములు, ఆలయ కమిటీ కార్యవర్గం ఘనంగా సన్మానించి ధర్మదండం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోట బుచ్చి గంగాధర్,గురుస్వాములు ఎలిగేటి రమేశ్, అంకతి భరత్, మగ్రి నర్సయ్య, అర్చకులు ఒజ్జెల శ్రీకాంత్ శర్మ, బాలక్రిష్ణ శర్మ, గంగాధర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



గురుస్వామికి దర్మదండం అందిస్తున్న అయ్యప్ప దీక్షపరులు

సావిత్రి బాయి జయంతి వేడుకల్లో తుల ఉమ,ఛైర్‌పర్సన్

కరీంనగర్ బ్యూరో,మనం న్యూస్ః సమాజంలో ప్రతి ఒక్కరు అబివృద్ధి సాధించాలన్నా కూడా విద్యనే ప్రదాన మని గుర్తించి మహిళల సమగ్రాభివృద్ధికి విద్యారంగాన్ని విస్తరించేందుకు కృషి చేసిన మహిళాభ్యుదయురాలు సావిత్రిబాయి పూలే అని తుల ఉమ అన్నారు.ఈరోజు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు,జడ్పి చైర్ పర్సన్ తుల ఉమ మాట్లాడుతూ మన ధర్మ శాస్త్రంలో చెప్పిన ప్రకారం మహిళలను నాలుగు గొడల మధ్యనే ఉంచాలన్న నిబందనను అతిక్రమించి పోరాడి





విద్యనభ్యసించడమేకాక తొలి మహిళా ఉపాద్యాయురాలిగా స్థానాన్ని సుస్థిరం చేసుకున్న సావిత్రిబాయి పూలే మహిళల హక్కుల కోసం అహర్నిషలు కృషిచేసారన్నారు.ఆమే కృషి వల్లే నేడు మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారని ప్రతి ఒక్క మహిళ కూడా అమెను రౌండ్ ద క్లాక్ మననం చేసుకొవాలన్నారు.అమె సూచించిన ఆశయాలను తప్పకుండా పాటిస్తూ ముందుకు నడువాల్సిన అవసరం ఉందన్నారు.నేటి సమాజంలో గ్రధాలయ చెర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి,జడ్పి ముఖ్య కార్యనిర్వహణ అధికారి పద్మజారాణి,జడ్పీ పర్యవేక్షకులు శ్రీనివాస్,రాజేందర్ రెడ్డి,కిషన్,జడ్పీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

ప్రైవేటు బడి బస్సులకు బ్యానర్లే అద్దాలు

-పట్టించుకోని రవాణా శాఖ అధికారులు



ధర్మారం,మనం న్యూస్:ధర్మారం మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు ఇష్టారాజ్యంగా మారింది.ఫీజులైతే వేలల్లో వసూలు చేస్తున్నారు గాని విద్యార్థులను చేరవేసే తమ సొంత వాహనాలకు సరైన ప్రమాణాలు పాటించడం లేదు. రోజు విద్యార్థులను దూర ప్రాంతాలకు చేర వేసే స్కూల్ వ్యాన్‌లలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తూ, కనీస రక్షణ చర్యలు చేపట్టండం లేదు.పగిలిన అద్దాలను బ్యానర్లతో మూసివేసి, సైడ్ మిర్రర్‌లు లేకున్నా కాలం నెట్టుకొసున్నారు.ఇదంతా జరుగుతున్నా రవాణా అధికారులు తమకేమి పట్టదన్నట్లు వ్యవహరిస్తుండడంతో ప్రైవేటు విద్యార్థుల తల్లిదండ్రులకు పరేషాన్‌గా మారింది.రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా లాభం లేదంటూ నిట్టూరుస్తున్నారు.ఎదైనా ప్రమాదం జరిగిన వెంటనే హడావిడి చేసే అధికారులు ప్రమాధాలు జరగక ముందే మేల్కొని చిన్నారి విద్యార్థులు ప్రయాణించే వాహనాలపై నిఘా పెట్టి, వాహనాలను ఎప్పడికప్పుడు తనిఖీలు చేయాలని ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిమ్మపల్లి టూ హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి

-సిరిసిల్ల డీఎంకు నిమ్మపల్లి వాసుల వినతి



సిరిసిల్ల డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు

కోనరావుపేట, జనవరి 4 (మనం న్యూస్) ః మండలంలోని నిమ్మపల్లి గ్రామం నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలనీ కొరుతూ సిరిసిల్ల డిపో మేనేజర్‌కు గురువారం గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ వారు మాట్లాడుతూ మారుమూల గ్రామమైనా నిమ్మపల్లి వాసులు నిత్యం రాష్ట్ర రాజధాని అయిన పట్నం వెళ్లెందుకు సిరిసిల్లకు వెళ్లి పడిగాపులు పడి బస్సును పట్టుకోని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో గ్రామం నుంచి హైదరాబాద్‌కు నిత్యం బస్సు సౌకర్యం కల్పించాలనీ కోరగా, డిపో మేనేజర్ సానుకులంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీకుమార్, ఉప సర్పంచ్ ప్రవీణ్, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

ధర్మారం,మనం న్యూస్:ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థిని అఖిల తెలంగాణ రాష్ట్ర స్థాయి 4వ సబ్ జూనియర్ అసోషియేషన్ నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ దీనా తెలిపారు.నవంబర్ 28న పెద్దపల్లి జిల్లా స్థాయిలో జరిగిన అండర్14 షార్ట్‌పుట్,డిస్కస్ త్రో విభాగంలో ప్రథమ స్థానం సాదించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు.ఈ నెల 8,9 తేదీలలో హైదరాబాద్ గచ్చబౌలి స్టేడియంలో జరిగే వ రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్న సందర్బంగా విద్యార్థినికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఇటి బైకెని కొంరయ్య,మ్యాకల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన ప్రజల శ్రేయస్సుకు నిరంతర కృషి

-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మల్లాపూర్, జనవరి 04, మనం న్యూస్: రాష్ట్రంలోని గిరిజన ప్రజల శ్రేయస్సు కోసం తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని వెంపెల్లి గ్రామంలో చేపట్టిన పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై గిరిజన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం అనేక



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 77 మంది గిరిజన రైతులకు ఒక్కొక్కరికి 21 గుంటల చొప్పున 42 ఎకరాల భూ పట్టాలను ఆయన పంపిణీ చేశారు. అలాగే వెంకట్రావుపేట గ్రామ కూడలిలో మున్నూరు కాపు, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరతమాత విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ రాజేశ్వర్, సర్పంచులు ఇస్లావత్ కరుణ శంకర్, మచ్చర్ల సాయమ్మ, ఎంపిటిసీలు ఆరె సుజాత



విగ్రహావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

పెద్దిరెడ్డి, బీట్ల నరేశ్, నాయకులు డీలర్ మల్లయ్య, నర్సారెడ్డి, ఎఎమ్‌సీ ఛైర్మెన్ శ్రీనివాస్, గంగా గౌరిశ్వర దేవస్థాన ఛైర్మెన్ క్రిష్ణరెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ రాంరెడ్డి, టిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు న్యామతాబాద్ రాజు, టిఆర్‌ఎస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు అమీనోద్దీన్, ఎఎమ్‌సీ డైరెక్టర్లు శ్రీనివాస్ నాయక్, రాజరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నిమ్మల భూమారెడ్డి, దేవయ్య, నాయకులు గోవింద్ నాయక్, కదురుక నర్సయ్య, రామాగౌడ్, గ్రంథాలయ డైరెక్టర్ సురేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడాయి ప్రభుత్వంపై లడాయి చేయండి

మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు

పెద్దపల్లి ప్రతినిధి,మనం న్యూస్ః బంగారు తెలంగాణ,కోటి ఎకారాలకు సాగు నీరు అంటూ బడాయి మాటలతో పాలన సాగిస్తున్న కేసిఆర్ ప్రభుత్వంపై రైతులు లడాయి చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిధి గృహంలో ఆయన గురువారం ఎర్పాటు చేసిన మిడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లడుతూ శ్రీరాంసాగర్,ఎల్లంపల్లి ప్రాజెక్టుల నీటిని ముఖ్యమంత్రి కేసిఆర్,భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరిష్‌రావు,ఆర్థికమంత్రి ఈటెల రాజెందర్ వారి స్వంత నియోజక వర్గాలకు తరలించుకుపోతున్నారని ఆరొపించారు. ముఖ్య మంత్రి మంత్రులుగా రాష్ట్ర మొత్తానికి ప్రాతినిధ్యం వహంచవలసిన వారు వారి స్వంత నియోజక వర్గాలకు అధిక ప్రాధాన్యమిస్తూ ఇతర ప్రాంతాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని ఆయన విమర్శించారు.మూడు రోజులు మాత్రమే నీటి సరఫరా చేస్తే పంటలు ఎలా పండుతాయని ఆయన ప్రశ్నించారు.స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేతకాని తనం వల్లే గత సంవత్సరం సాగునీరందక నియోజక వర్గంలోని వేలాది ఎకరాల్లో పంట పోలాలు ఎండి పోయినట్టు ఆయన ఆరోపించారు.గత సంవత్సరం సాగు నీరందించాలని అడిగిన రైతులపై అక్రమ కేసులు బనాయించిన ఘనత టిఆర్‌ఎస్ ప్రభుత్వానికే



కేసీఆర్ ప్రభుత్వంపై రైతులు లడాయి చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే

దక్కిందన్నారు.రైతులు సాగునీటి కోసం ఉద్యమించాలన్నారు.ఈసమావేశంలో యుత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంఛార్జి మంతని నర్సింగ్,రమేష్,శ్రీనివాస్, జయదేవ్,స్వామి,పరమేశ్వర్,లక్ష్మన్ తదితరులు పాల్గోన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో రైతులకు మేలు...



జి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో మాధాపూర్ గ్రామాన్ని పరంపరాగ్ కృషి వికాస్ యోజన పథకం కింద ఎంపిక చేశారు

వ్యవసాయ శాస్త్రవేత్త జి.వేణుగోపాల్

గన్నేరువరం జనవరి04 మనం న్యూస్: గన్నేరువరం మండలంలోని మాధాపూర్ గ్రామంలో గురువారం రోజున సేంద్రియ వ్యవసాయం విధానంపై కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వ్యవసాయ శాస్త్రవేత్త జి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో మాధాపూర్ గ్రామాన్ని పరంపరాగ్ కృషి వికాస్ యోజన పథకం కింద ఎంపిక చేశారు.ఈ సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడటం వలన భూసారం తగ్గుతుందన్నారు మెట్ట ప్రాంతాలలో సేంద్రియ ఎరువుల ద్వారా మామిడి, బత్తాయి, టమాటో, బెండ పంటలు అధిక సాధించవవచ్చారు ప్రమాదకరమైన రసాయన ఎరువులు,పురుగు మందుల పిచికారివలన క్యాన్సర్,డయాబిటెస్ వ్యాధులకు గురవుతున్నారని అన్నారు.అనంతరం గ్రామంలోని 50 మంది రైతులకు వర్మి కంపోస్ట్ బెడ్ కిట్లను పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి తన్నీరు శరత్‌రావు ,తహశీల్దారు జినుక జయంత్,ఏఒ విశ్వతేజ్,సర్పంచ్ మాడ్గుల రవిందర్ రెడ్డి, మండల రైతు సమన్వయకమిటి అధ్యక్షుడు బోడ మాధవరెడ్డి,ఏఇఒ లు నరేష్,సౌమ్య రైతులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడికి సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

విశ్వ వయో వృద్దుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో అయ్యప్ప, సరస్వతి, శనైశ్వర ఆలయాలకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అల్లె సంఘయ్యను విశ్వ వయో వద్దుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిలుక గంగారాం, కొక్కుల గంగాధర్,బాలె దేవయ్య, కాచర్ల శంకర్ తదితరులు సన్మానించారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.

లయన్స్ క్లబ్, జ్యోతి వాణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ట్రీ గార్డులు పంపిణీ



ట్రీ గార్డులను పంపిణి చేస్తున్న దృశ్యం

కథలాపూర్, జనవరి 04 (మనం న్యూస్)ః లయన్స్ క్లబ్, జ్యోతి వాణి టాలెంట్ స్కూల్ ఆద్వర్యంలో కథలాపూర్ మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలకు ట్రీ గార్డులు పంపిణి గురువారం చేశారు. గ్రామంలోని ఇతర వార్డుల్లో హరిత హరం కార్యక్రమంలో నాటిన మొక్కలకు రక్షణగా ట్రీ గార్డులను అమర్చారు. ఈ కార్యమ్రంలో గ్రామ సర్పంచ్ మేడిపల్లి సాయిరెడ్డి, ఎం.పి.టి.సి. ఆదిరెడ్డి, అరిసె శంకర్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, యువజన సంఘాల నాయకులు జిల్ల రాజు, రామగిరి సాగర్, ఎం.డి.ఫెరోజ్, శ్రీపతి రెడ్డి, అర్జున్ సింగ్, మొగిలి భూమేష్, ఎం.డి.యూనుస్ తదితరులు పాల్గోన్నారు.

మైలారంలో ప్రమాదసూచికలని ఏర్పాటు చేసిన పోలీసులు



గన్నేరువరం జనవరి04 మనం న్యూస్: మండల కేంద్రంలోని మైలారం గ్రామంలో పాఠశాల వెనుకగల రోడ్డుకు ఆనుకొని ఉన్న మోట బావి ప్రమాదకరంగా ఉందని ఎస్సై వంశీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం రోజున రోడ్డు ప్రక్కన ఉన్నబావిని కొంత భాగం పూడ్చి ప్రమాదసూచికలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది దుదియా నాయక్,రాజు,రవి పాల్గోన్నారు.

ఎన్నికలు లేక కార్మికులకు ఇబ్బందులు



మాట్లాడుతున్న నాయకులు

బెల్లంపల్లి, జనవరి 4, (మనం న్యూస్) : కాసిపేట మండలం దేవాపూర్‌లోని ఓరియెంట్ సిమెంట్ కర్మాగారంలోఆల్ కాంట్రాక్టర్స్ మల్టీపుల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు అన్నం కుమార్ మాట్లాడుతూ ఆనాడు కార్మికులకు ఏమీ తెలియని పరిస్థితుల్లో యూనియన్ నాయకుడిగా ఎన్నుకోబడిన రాములు నాయక్ యాజమాన్యానికి తొత్తుగా మారి కార్మికుల సమస్యలను విస్మరిస్తున్నారని దుయ్య బట్టారు. అలాగే కార్మికులు మృతిచెందుతున్న పట్టించుకునే పరిస్థితులు లేవని మం డిపడ్డారు. ఎన్నికలు జరిగి 6 సంవత్సరాలు గడిచిన ఎన్నికలు పెట్టకుండా ప్రభుత్వం అండ చూసుకొని కార్మికులకు న్యాయం చేయకపోవడంలో అంతర్యాయం ఏమిటిని ప్రశ్నించారు. 2 వేల మంది కార్మికుల ఊసురుపోసుకుంటూ, నాయకునిగా చెలామణి అవుతూ ఒక నియంతా వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు అని అన్నారు. ఇకనైనా ఎన్ని కలు జరిపించాలని, లేదా కార్మికుల న్యాయమైనా చేయాలని లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు.

ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం




చెక్కు అందజేస్తున్న దృశ్యం

జెడ్పీటిసి చుంచు చిన్నయ్య

లక్షెటిపేట, జనవరి 4, (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని జెడ్పీటిసి చుంచు చిన్నయ్య అన్నారు. గురువారం స్థానిక విశ్రాంతి భవన ఆవరణంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను విజయ వంతంగా ప్రవేశ పెడుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. దండేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన రమకు శస్త్రచికిత్సకోసం నిధికి దరఖాస్తు చేసుకోగానే రూ 33 వేలు మంజూరవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బాకం లచ్చన్న, ఎఎంసి డైరెక్టర్ కటకం అశోక్, నాయకులు నడిమెట్ల రాజన్న, కిషన్, లింగన్న, అంకతి రమేష్‌లు పాల్గొన్నారు.

ప్రజాకవి సత్యం గౌడ్ రచనలు అభినందనీయం

ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్



సత్యం గడక కవిత సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటెల రాజేందర్

హుజురాబాద్, మనం న్యూస్ ప్రజాకవి సత్యం గౌడ్ రచనలు అభినందనీ యమని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ కొనియాడారు. గురువారం హుజు రాబాద్‌లో సత్యం గౌడ రచించిన 'మానవతాసార బోధనలు, నిస్వార్థ సేవలోనే పరమార్థ సారం' అనే కవిత సంకలనాన్ని మంత్రి అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజానికి ఉపయోగపడే రచనలు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, నగర పంచాయితీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎడవల్లి కొండాల రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పల్లె అంజయ్య, ప్రధాక కార్యదర్శి దరిపెల్లి సంతోష్, కె బాబురావు, రవితే, తిరునగరి వెంకటేశ్వర స్వామి తదితరుతలు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృది బాధ్యత యాజమాన్య కమిటిదే

ఎంఈవో

మందమర్రి రూరల్, జనవరి 4, (మనం న్యూస్) : పాఠశాలల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటి పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలని మండల విద్యాధికారి జాడి పోశయ్య అన్నారు. గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధి భాధ్యత యాజమాన్య కమిటి, చైర్మన్‌ల, సభ్యులపై ఉందన్నారు. పాఠశాలల పర్యవేక్షణ చేస్తూ గ్రామాల్లోని బడుగు,బలహీన వర్గాలకు చెందిన పిల్లలను ప్రభుత్వం బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు ఇస్తూ, పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పద్మజ, రాజ్యలక్ష్మీ, ఆర్పీ సదయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్

స్వచ్ఛ మంచిర్యాలుగా తీర్చి దిద్దుదాం

మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 4, (మనం న్యూస్) : స్వచ్ఛా సర్వేక్షణ్ 2018 కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల పట్టణంను స్వచ్ఛా మంచిర్యాలగా తీర్చి దిద్దుటకు తగు చర్యలు తీసుకోవాలని తద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొం దుటకు, అత్యుత్తమ ర్యాంకు పొందుటకు ప్రజలు సహకరించాలని మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ కోరారు. , చెత్త సేకరణ, రవాణా మొదలగుని స్వచ్ఛా సర్వేక్షణ్ 2018 లక్షణాలు,ఎట్టణంలో ఇండ్ల యాజమానులు, హోటళ్లు, స్కూల్లు, కాలే జీలు, కళ్యాణ మండపాల ప్రదేశంలో చెత్తను పడవేయడకుండా,. ప్రతి ఒక్కరు తడి చెత్త కోసం ఆకుపచ్చ, పొడి చెత్త కోసం నీలం రంగు బుట్టలను ఏర్పాటు చేసుకోని పురపాలక సంఘం వాహనాలకు మాత్రమే అందించాలి. స్వచ్ఛా భారత్ కార్య క్రమాలకు గురించి తెలియజేయాలి. పురపాలక సంఘం సేవల కొరకు 'పురసేవా' యాప్‌ను గుగూల్‌ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోని వినియోగించాలని, చెత్త శుద్ధికై... చిత్త శుద్ధితో పట్టణ పరిశుభ్రతను తోడ్పాలని కోరారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

-సబ్ కలెక్టర్ రాహుల్ రాజ్



సబ్ కలెక్టర్ రాహుల్ రాజ్

బెల్లంపల్లి టౌన్, జనవరి 4, (మనం న్యూస్) : విద్యా, వైద్య ం, వ్యవసాయంపై ప్రత్యే క దృష్టి పెట్టి సమస్యలను పరి ష్కారిస్తానని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బెల్ల ంపల్లి సబ్‌కలెక్టర్‌గా గు రువారం నూతనంగా భాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్ల ాడుతూ బెల్లంపల్లిలో నెలకొని ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. మొదటిసారి ఐఎఎస్‌గా ఎంపికై ఇక్కడా విధుల్లోకి రావడం సంతోష కరంగా ఉందని పేర్కొన్నారు. అధికారులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కాగా బెల్లంపల్లి డివిజన్‌లోని వివిధ మండలాలకు చెందిన తాహసీల్దార్, రవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

దళిత వ్యతిరేకి కేసీఆర్

బిజెపి ఎస్సీమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

బెల్లంపల్లి టౌన్, జనవరి 4, (మనం న్యూస్) : ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత వ్యతిరేకి అని బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి సెగ్గం రామకృష్ణ విమర్శించారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని బిజెపి కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానా కేసీఆర్ ఆ మాటను తుంగలో తొక్కి తానే గద్దెను ఎక్కారని అన్నారు. అన్ని విషయాల్లో రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దళితులకు ఇస్తానా 3 ఎకరాల భూమి, అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మరెన్నో హామీలు ఇచ్చినప్పటికి ఆ హామీలను నేరవేర్చలేదని అన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి రాష్ట్ర పర్యావరణ సెల్ జాయింట్ కన్వీనర్ కుసుమ భాస్కర్, పట్టణ అధ్యక్షులు సోమశేఖర్, నాయకులు శ్రీనివాస్, అరుణ్‌గౌడ్, రమేష్, నరేందర్ పాల్గొన్నారు.

మేదరి కులస్తులను ఎస్టీలో చేర్చాలి

దండేపల్లి, జనవరి 4, (మనం న్యూస్) : మహేంద్ర మేదరి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం మండల నాయకులు నరేష్ చిలవేరి పెద్దయ్యలు అన్నారు. గురుఆరం దండేపల్లి మండల మేదరిపేటలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేదరిలు అడవిలో దొరికే వెదురుబొంగుపై ఆధాపడి జీవనం కొనసాగిస్తున్నారని, అడవి సంపదపై ఆధారపడి వున్న మేదరిలను ఎస్టీలుగా గుర్తించి 50 సంవత్సరాలు దాటిన వారికి1000 రూపాయాల ఫించన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శేర్ల వినోద్,రమేష్, కిరణ్, రవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మాటలకే పరిమితమైన టీఆర్ఎస్

- చేతల్లో లేని అభివృద్ధి

మిరుదొడ్డి, జనవరి 4, మనం న్యూస్: కాంగ్రెస్ హయాంలో జరిగినటువంటి అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వంలో జరగడం లేదని మాజీ మంత్రి చెరుకుముత్యంరెడ్డి ఆరోపించారు. గురువారం ఆత్మీయపలకరింపు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లింగుపల్లి గ్రామంలో కార్య కర్తలను కలిసి ప్రజలతో మమేకమై వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన నిధులు, మన నియామకాలు మనకు వస్తాయనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మాట లకు పరిమితమై ప్రజలను మోసం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇండ్లు నిర్మించుకోవడానికి ఒక్కో ఇంటికి రూ. 1.5 లక్షల చొప్పుని నిధులు మం జూరు చేస్తే రాష్ట్ర ప్రభు త్వం డబుల్ బెడ్రూంల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదన్నా రు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పినప్పటికీ మండల పరిధిలోని లింగుపల్లి గ్రామంలో ఉన్న ఏ ఒక్క దళితునికి భూమి ఇవ్వలేదన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాల్సిందిపోయి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజ ల సమస్యలు తీర్చడం కోసం వారి పక్షాన నిలబడి ఆందోళన కార్యక్ర మాలు చేపడుతా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు అల్వాల కిష్టయ్య, నేరెండ్ల భూమా గౌడ్, చెప్యాల రాజుతోపాటు లింగుపల్లి గ్రామస్థు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామస్థులతో ముచ్చటిస్తున్న చెరుకు ముత్యంరెడ్డి

పేలిన గ్యాస్ సిలిండర్





గజ్వేల్, జనవరి 4, మనం న్యూస్: ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన గజ్వేల్ మండలం దిలాల్‌పూర్ గ్రామంలో గురువారం రోజు ఉదయం చోటుచేసుకుంది. దిలాల్‌పూర్ గ్రామానికి చెందిన మద్ది రాజిరెడ్డి ఇంట్లో ఉదయం వంట చేసిన అనంతరం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న బియ్యం, బట్టలు, టివి తదితర సామాన్లు కాలిపోగా నిత్యావసర సరుకులు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో ప్రాణాపాయం తప్పింది. దీంతో గ్రామంలో పెను ప్రమాదం తప్పిందని, సిలిండర్ పేలడంతో చుట్టు ఎక్కల వారు భయబ్రాంతులకు గురై అగ్నిమాపక కేంద్రాన్ని సమాచారం అందించారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

డబుల్ నిర్మాణాల్లో సిద్దిపేట జిల్లా ముందంజ

- ఇప్పటికే 1630 ఇండ్లు లబ్ధిదారులకు అందజేత
- మిగితావి జూన్‌లోపు పూర్తి
- జిల్లా నోడల్ అధికారి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు

దుబ్బాక, జనవరి 4, మనం న్యూస్: డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా ముందుందని జిల్లా నోడల్ అధికారి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రోజున దుబ్బాకలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. సిద్దిపేట జిల్లాకు 11 వేల ఇండ్లు మంజూరు కాగా 9 వేల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 1630 ఇండ్ల ను నిరుపేద కుటుంబాలకు అందించామన్నారు. 2500ల ఇండ్లు ప్లాస్టరింగ్‌తోపాటు పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. మిగితావన్నీ జూన్‌లో పూర్తి చేసి నిరుపేదలకు అందిస్తామన్నారు. డబు ల్‌బెడ్ రూం నిర్మాణాలు రూ. 600 కోట్లతో ప్రతిపాదనతో ప్రారంభం కాగా రూ. 299 కోట్లు నిర్మాణానికి ఉపయోగించామన్నారు. వీటన్నింటిని నిరుపేదలందరికి అందించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో అధికారుల పర్యవేక్షణలో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం రవిందర్, ఏఎంసి చైర్మన్ గుండెల్లి యెల్లారెడ్డి, వైస్ చైర్మన్ నారాగౌడ్, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి, మల్లాయపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్, టీఆర్ఎస్ నాయకులు పడాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న నోడల్ అధికారి

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గజ్వేల్, జనవరి 4, మనం న్యూస్: ఆరోగ్యప్రదమైన తెలంగాణ ప్రభుత్వం కావాలని గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ప్రభుత్వ పరంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని టీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజు గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అహ్మదీపూర్ గ్రామంతోపాటు పిడిచెడ్, దిలాల్‌పూర్, శేరిపల్లి, కొల్గూరు గ్రామాలకు చెందిన సుమారు 350 మందికి వైద్య సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కో ఆప్షన్ సభ్యుడు హైమద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్, నేతలు నిజాం, లింగం, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీవ్యవస్థ సులభంగా ఉండాలి





రేషన్ ధాన్యం నిల్వ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎస్ఓ

దుబ్బాక, జనవరి 4, మనం న్యూస్: ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు, ప్రజలకు అతి త్వరగా నాణ్యమైన బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టుందని డిఎస్ ఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారంనాడు దుబ్బాక మార్కెట్ యార్డులో రేషన్ ధాన్యం నిల్వ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లా డుతూ మిల్లర్లు మిల్ చేసి ఇచ్చిన ధాన్యాన్ని ఇంతకుముందు సిద్ది పేట, అక్కారం నుండి తీసుకొని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి, అక్కడి నుండి సరఫరాచేయబడేదిగా ఉండే దన్నారు. కానీ నేడు ప్రభుత్వం ఆ సమ స్యను పరిష్కరించేందుకు ఆయా నిర్ణీత ప్రదేశాల్లోనే ధాన్యం నిల్వ కేంద్రాలను ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో దు బ్బాక, హుస్నాబాద్‌లలో ధాన్యం నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. రైస్ మిల్లర్లు అందించే రా రైస్‌ను ఇక నుండి దుబ్బాకలోని ధాన్యం నిల్వ కేంద్రంలోనే ని ల్వఉంచి ఇక్కడి నుండే నేరుగా ప్రజా పంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేయ డం జరుగుతుందన్నారు. దీనిద్వారా రవా ణా భారం తగ్గడంతో పాటు రైస్ మిల్లర్లకూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో డిఎం రవిం దర్, గోడౌన్ ఇంచార్జ్ అజారొద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుం డెల్లి యెల్లారెడ్డి, వైస్ చైర్మన్ నారాగౌడ్, డైరెక్టర్‌లు అస్క రవి, శ్రీనివాస్‌గౌడ్, నర్మెట కిష్టారెడ్డి, రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందు, జిల్లా నాయకు లు కాపర్తి కృష్ణమూర్తి,శివశంకర్,ఆంజనేయులు, చంద్ర శేఖర్, కామర్స్ ఆఫ్ఛాం బర్స్ అధ్యక్షుడు చింత రాజు, వ్యాపారవేత్తలు విశ్వం, నల్ల శ్రీనివాస్, రేషన్‌డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మంద లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో సావిత్రిబాయి పూలే 187వ వేడుకలు

జహీరాబాద్, జనవరి 04, మనం న్యూస్.. మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సామాజిక వేత్త సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినంగా అధికారికంగా ప్రకటించాలని టీ మాస్ ఫోరం నాయకులు ఎస్.మహిపాల్, మార్కుబాబులు అన్నారు. బుధవారం నాడుసావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ ఫోరం నాయకులు కమల్, నాగేష్, సలీమోద్దీన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో....

జహీరాబాద్ పట్టణంలోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు ఎ.అవినాష్ మాట్లాడుతూ యువత సావిత్రీబాయిని నిధర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిలాష్, నవీన్, సలీమ్, అలీమోద్దీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ప్రతేక తరగతులు

న్యాల్‌కల్, జనవరి 04, మనం న్యూస్: పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని ఉద్దేశంతో పదవతరగతి విద్యార్థులకు ప్రతేక తరగతులను నిర్వహిస్తున్నట్లు రేజింతల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లావన్య తెలిపారు. పాఠశాలలో సాయంత్రం ప్రతేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ పదవ తరగతి దిశ చాల కీలకమైనదని అన్నారు.

విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. చదువును కష్టంగా కాకుం డా ఇష్టంగా చదవాలని అన్నారు, తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి



అంధులను సన్మానిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

(మొదటి పేజీ తరువాయి)

సిద్దయ్యను ప్రిన్సిపల్ జ్యోతిను శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నగర మేయర్ ఆకుల సుజాత మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాల అంధులను ఆదుకుంటుందని 1500 పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. అంధులమని భాదపడవద్దని మీ కోసం లూయిబ్రెయి లిపిని కనిపెట్టి అందించడానిన దీనిని సద్వినియోగం చేసుకోవల్సి అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు స్నేహ సోసైటి అంధ విద్యార్థులు ఆటు పాఠశాలతో అలరించారు. అనంతరం పలువురు అందులని ఇంచార్జి ఏ.రవీంధర్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆర్ఓ నవనీత ఐసిడిఎస్ పిడి స్రవంతి, స్నేహా సోసైటి క్యాదర్శి సిద్దయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో హాజరైన అంధులు

పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే

నిజామాబాద్ టౌన్, జనవరి4, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటు రోడ్లు, మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పట్టణాన్ని సుందర నగరంగా మారుస్తానని, 30 కోట్లు వేచిస్తున్నామని, సిఎం కేసిఆర్ సహాకారం, అధికార సహాకారంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నదన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్, కార్పొరేటర్ అధికారులు,ఫ్లోర్ లీడర్ ఏనుగందుల మురళి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాగారం రైల్వే గేటు దగ్గర అర్సపల్లి పనులను పరిశీలించారు.

ప్రజాలకు అందుబాటులో ఉంటా



సబ్‌కలెక్టర్ అనురాగ్ జయంతి

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రిలో వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేదుకు ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి సాధిస్తానన్ని రోగులకు మేరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు గంగాధర్, విఠల్, పరిపాలన అధికారి, సిబ్బంది ఉన్నారు.

సబ్‌కలెక్టర్‌ను సన్మానించిన ఉపాధ్యాయ సంఘు...

బోధన్ పట్టణానికి నూతనంగా సబ్‌కలెక్టర్ బాద్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతిని ఉపాధ్యాయ సంఘం ఇల్తెపు శంకర్ అద్వర్యంలో సాలువావేసి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలు పలు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఉన్నారు.

కంఠేశ్వర్ ఆలయంలో ఎమ్మెల్సీకి ఘన సన్మానం



నిజామాబాద్ టౌన్, జనవరి 04, మనం న్యూస్ః నిజామాబాద్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఆకుల లలిత రాఘవేంధర్‌ను ఆలయ సిబ్బంది, భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్సీ వివరించారు.